

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

జగన్‌తో విసిగిపోయిన వైసీపీ నేతలు టీడీపీలో చేరతాం అంటున్నారు. మంచివారు, పార్టీకి పనికొస్తారనుకునే వాళ్లనే తీసుకుంటున్నాం. అలాంటివారి చేరికలను ప్రోత్సహించి కలిసి పనిచేయాలి. రా కదలిరా సభలు ముగిశాక మరో ప్రజాచైతన్య యాత్రకు శ్రీకారం. 50 రోజులే ఉన్నందున ప్రతి ఒక్కరూ సీరియస్‌గా పనిచేయాలి. బీసీ సాధికార సభలకు మంచి స్పందన వచ్చింది. ప్రతి నియోజకవర్గంలో బీసీ సాధికార సభలు నిర్వహించాలి. జగన్ మోసం చేశారనే భావన ప్రతి బీసీ వ్యక్తిలో ఉంది. - చంద్రబాబునాయుడు

## నేడు పర్చూరులో చంద్రబాబు రా.. కదలిరా సభ

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో శనివారం టీడీపీ అధినేత చంద్రబాబు రా..కదలిరా సభ జరగనుంది. చంద్రబాబు ఉండవల్లి నివాసం నుండి మధ్యాహ్నం 2.30కి హెలీకాప్టర్‌లో బయలుదేరి 3.05కి ఇంకొల్లు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.15నుండి సాయంత్రం 4.45వరకు ఇంకొల్లులో జరిగే రా..కదలిరా సభలో పాల్గొంటారు. సభానంతరం సాయంత్రం 5.10కి హెలీకాప్టర్‌లో తిరిగి బయలుదేరి 5.35కి ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.



## నో అబ్జెక్షన్

ఆటంకాలన్నీ అధిగమించి రాజధాని ఫైల్స్ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా విడుదల కాకుండా ముఖ్యమంత్రిగా తన శక్తి యుక్తులన్నీ వినియోగించాడు జగన్. హైకోర్టు ఆ ఆటలను సాగనివ్వలేదు. స్టే కొనసాగించేందుకు హైకోర్టు నిరాకరించటంతో సినిమా విడుదలకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. తెలుగు ప్రజలంతా సినిమా చూసి, వాస్తవాలు తెలుసుకోవాలని ఈ సందర్భంగా చంద్రబాబు పిలుపు ఇచ్చారు. 'రాజధాని ఫైల్స్ సినిమా ఊసెత్తితేనే - జగన్‌రెడ్డికి భయమని యువనేత లోకేష్ వ్యాఖ్యానించారు. రాజధాని ఫైల్స్ సందేశాత్మక సినిమా అని,చారిత్రక అమరావతి ఉద్యమాన్ని, దానిపై జగన్ ప్రభుత్వ కుతంత్రాలను దర్శకుడు కళ్లకు కట్టినట్టు చూపించాడని అచ్చెన్నాయుడు అభినందించారు.

- వివరాలు లోపలి పేజీలో..



# మా జోలికొస్తే.. మీ కుర్చీ మడతెట్టేస్తాం

### నెల్లిమర్ల సభలో జగన్‌కు యువనేత లోకేష్ హెచ్చరిక

- 'రాజధాని ఫైల్స్' పేరు వింటేనే తాడేపల్లి పిల్లికి వణుకు
- మీ పాలనపై జనం దగ్గరకే వెళదాం

2



34

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



'రాజధాని ఫైల్స్' సినిమా విడుదలకు ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వైసీపీ దుర్మార్గపు కుట్రకు బలైపోయిన అమరావతిని చూసి భూములిచ్చిన రైతుల ఆక్రందన, ఆవేశంచూసి చలించిపోయి -భావావేశంతో సినిమా తీసినట్టు దర్శకుడు భానుశంకర్ చెప్తున్నారు.

చీకట్లను చీల్చుకుని
వెలుగుపర్చె తెరనిండా
'రాజధాని ఫైలు' చూడ
జ.మో.రె. విధ్వంసకాండ!!

కక్షగట్టి ప్రదర్శించె
అహంబావి దమననీతి!
రైతు గుండె అవిసిపోయె
శోభించగ అమరావతి!!

'ఫైలు'నుంచి బయటపడెను
వైసీపీ బాగోతం!
రాష్ట్రజనం తేల్చగలరు
ఫ్యాను గుర్తు బండారం..!!

సాగవింక కుతంత్రాలు
డాంబికాల దమాబుసు!
కుప్పకూలు రోజొచ్చెను
తాడేపల్లి ప్యాలెసు!!

-మహాదేవ

అధికారంలోకి రాగానే పొత్తులకు సహకరించిన

## నేతలకు ప్రాధాన్యత

- చంద్రబాబు



- పొత్తులు ఉండడంతో అందరికీ టికెట్లు ఇవ్వలేమన్న టీడీపీ అధినేత
- టికెట్ రాలేదని ఎవరూ నిరుత్సాహపడవద్దని సూచన
- పార్టీని నమ్ముకున్నవారికి కచ్చితంగా న్యాయం చేస్తామని భరోసా

7

చంద్రబాబు నివాసంలో

## రాజశ్యామల యాగం



5

వాలంటీర్ల భవితను అంధకారం చేయడానికి

### జగన్‌రెడ్డి కుట్ర

- బొండా ఉమా

10

### సంక్షేమ సారథి చంద్రబాబే

- కూన రవికుమార్

10

తిరుమల క్షేత్రంలో

### ధర్మమెక్కడుంది?

- సప్తగిరి ప్రసాద్

11

అధికార దుర్వినియోగం, దొంగఓట్లు
కొండెపిలో మంత్రి సురేశ్

### అడ్డగోలు వ్యవహారాలు

- డోలా బాలవీరాంజనేయస్వామి

12

చైతన్యరథం

# మా జోలికొస్తే.. మీ కుర్చీ మడతెట్టేస్తాం

## నెల్లిమర్ల సభలో జగన్‌కు యువనేత లోకేష్ హెచ్చరిక



- 'రాజధాని ఫైల్స్' పేరు వింటేనే తాడేపల్లి పిల్లికి వణుకు
- మీ పాలనపై జనం దగ్గరకే వెళదాం
- డేట్, టైం మీరే చెప్పండి
- టీడీపీతోనే నిజమైన సంక్షేమం
- రెండు నెలల్లో అన్ని లెక్కలు తేలుస్తాం

నెల్లిమర్ల: పసుపు సైనికులు, జనసేన కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. మీరు చొక్కా చేతులు మడిస్తే, మేము కుర్చీలు మడతేసి, మీకు సీటు లేకుండా చేస్తామని హెచ్చరించారు. జగన్ ఏదో చెబుతున్నారు.. వైకాపా నాయకులు చొక్కా చేతులు మడతపెట్టుకుని పోరాటానికి సిద్ధంగా ఉండాలంటున్నారు. ఆ బూమ్‌బూమ్ బ్యాచ్‌కు చెబుతున్నా.. చొక్కా చేతులు మడతపెట్టుకుంటే ఊరుకునే వారు ఎవరూ లేరు. మీరు చొక్కా మడతపెడితే మేం కుర్చీలు మడతపెడతాం. మీ కుర్చీ మడతపెట్టి సీటు లేకుండా చేస్తామంటూ ఒక కుర్చీని మడతపెట్టి మరీ చూపించారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడారు. మావైపు 60 లక్షల మంది పసుపుసైన్యం, లక్షలాది జనసైనికులు ఉన్నారు. మా వాళ్లు కుర్చీలు మడతపెడితే మీరు పారిపోవడం ఖాయం. మా జోలికి వస్తే ఎవరినీ వదిలిపెట్టం. నీకు సీటు లేకుండా చేస్తాం.. మీరు రెడీనా అన్నప్పుడు సభకు హాజరైనవారి నుంచి మంచి స్పందన వచ్చింది. ఉత్తరాంధ్ర అమ్మలాంటిది. అమ్మప్రేమకు షరతులు ఉండవు.. ఉత్తరాంధ్రప్రజల ప్రేమకు కూడా ఉండవు. ఎవరైనా మంచి పని చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకుంటారు. చెడు చేస్తే పాతేస్తారు. విజయనగరం జిల్లా పేరులోనే విజయం ఉంది. ఇక్కడ నుంచి ఏ కార్యక్రమం చేసినా విజయంసాధించడం ఖాయం. విజయనగరంలో పైడితల్లి అమ్మవారి దేవాలయంతో పాటు, రామతీర్థం దేవాలయం ఉన్న పుణ్యభూమి ఈ నెల్లిమర్ల నియోజకవర్గం.మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు నడియాడిన నేల ఈ ప్రాంతం అని లోకేష్ అన్నారు.

### ఎందుకంత భయం

జగన్‌రెడ్డిని చూస్తే ప్యాలెస్‌లో పిల్లిలా కనిపిస్తున్నాడు. రాజధాని ఫైల్స్ సినిమా బయటకు రాకుండా అడ్డుకోవాలనుకున్నాడు. అసినిమా పేరు వింటేనే జగన్ రెడ్డికి భయం. రాజధాని ఫైల్స్ సినిమా ఆడుతున్న థియేటర్ల వద్దకు పోలీసులను పంపాడు. ఎంతగా భయపడుతున్నాడో చూడండి. యాత్ర-2 సినిమా వైకాపాకు అంతిమయాత్రలా మారింది. రాజధాని విషయంలో జగన్‌రెడ్డి ఎన్నోసార్లు యు టర్న్‌లు తీసుకున్నారు. రాజధానికి కనీసం 30వేల ఎకరాలు కావాలన్నాడు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం ఇష్టం లేదన్నాడు. రాజధానిలోనే ఇల్లు కట్టుకున్నానని చెప్పి నమ్మించాడు. సొంత భూమి అందరి కల. 3 పంటలు పండే భూమి చంద్రబాబు పిలుపు మేరకు రాష్ట్ర రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు 35 వేల ఎకరాలు ఇచ్చారు. నాడు జగన్, పవన్, మోదీ కూడా అమరావతికి సంపూర్ణంగా మద్దతిస్తున్నామని చెప్పాకే భూములిచ్చారు. కానీ జగన్ నేడు రైతుల త్యాగాలను అవమానిస్తున్నాడు. జగన్‌రెడ్డి ఓ సైకో. వైకాపాలో ఉన్నవారందరూ సైకోలే. బ్లేడ్ బ్యాచ్ లే. రాజధానికి మద్దతిస్తామని చెప్పి మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నా రు. ఉత్తరాంధ్రలో ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు, అభివృద్ధి చేయలేదు. సొంత బాబాయి వైవీ సుబ్బారెడ్డి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా మరో ఐదేళ్లు ఉండా లని చెబుతున్నారు. సిగ్గుండాలి. ఉన్న రాజధానిని చెడగొడతారు. మీరు రాజధానిని కట్టలేరు. అవకాశం లేని హైదరాబాద్ కావాలంటారా అని లోకేష్ మండిపడ్డారు.

### జనం దగ్గరకే వెళదాం.. రెడీనా?

సైకో జగన్ ఒక మాట వాస్తవం చెప్పాడు. ఆయనకు స్టార్ క్యాంపెయినర్లు లేరట..జనమే స్టార్ క్యాంపెయినర్లంట. ఛాలెంజ్ చేస్తున్నా...ప్లేస్, టైం చెప్పండి. మీరు తీసుకొచ్చిన బూమ్‌బూమ్ దుకాణాల వద్దకు వెళ్దాం..నీ పాలన ఎలా ఉందో మందుబాబులను అడుగుదాం..నువ్వు సిద్ధమా? మద్యం దుకాణాల వద్దకు వెళ్తే మందుబాబులు ఈ ప్రభుత్వాన్ని ఎన్ని బండబూతులు తిడతారో అర్థమవుతుంది. సాక్షి పేపర్, జగన్, వైకాపా నాయకులు సిద్ధమా? తెలుగింటి ఆడపడుచులు కూడా ఆలోచించాలి..సంపూర్ణ మద్య నిషేధం చేశాక ఓట్లు అడుగతానన్నాడు చేశాడా.. ఊరూరా, ఇంటింటికి బెల్టు షాపుల ద్వారా మద్యం సరఫరా చేస్తున్నాడు. అధికారులకు టార్గెట్ లు ఇచ్చి మరీ మద్యం అమ్మిస్తున్నాడు.

రెండో ఛాలెంజ్ చేస్తున్నా...మీరు ఎంచుకున్న ఇంటికే వెళదాం. 4 ఏళ్ల పది నెలల పాలనలో మీరు పెంచిన నిత్యావసర సరకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, వేసిన పన్నుల గురించి అడుగుదాం. కరెంట్ ఛార్జీలు, ఆర్టీసి, పెట్రోల్, డీజిల్ ధరలు, చెత్తపన్నులతో పాటు, నిత్యావసర ధరలు పెంచి పేదవారి ఇళ్ళు గుల్లచేస్తున్నారు. ప్రజలు వైసీపీకి కరెంట్ షాక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆడబిడ్డలు మీకు షాక్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. డీఎస్సీ అభ్యర్థులు నన్ను కలిశారు. ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదు. నోటిఫికేషన్లు లేవు. ఈ సీఎం ఎప్పుడు దొరుకుతాడా అని యువత చూస్తున్నారు. యువత వద్దకు వెళ్లే దమ్ము జగన్ రెడ్డికి ఉందా? జాబ్ కేలండర్ ఏమైంది? జనానికి సమాధానం చెప్పలేక పరదాలు కట్టుకుని తిరిగే వ్యక్తి. జగన్ ఎక్కడ కనబడతాడా కర్ర తీసుకుని తరిమితరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని లోకేష్ స్పష్టం చేశారు.

### 10 ఇచ్చి 100 గుంజేస్తున్నారు

జగన్ రెడ్డి కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్. బల్ల పైన బులుగు బటన్ నొక్కి అకౌంట్ లో రూ.10 వేసి, బల్ల కింద ఉన్న రెడ్ బటన్‌తో వంద లాగేస్తున్నారు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచి బాదుడే బాదుడు. ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచి బాదుడే బాదుడు, ఇంటిపన్ను, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి బాదుడే బాదుడు. బూమ్ బూమ్, ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్ తో లిక్కర్ రేట్లు పెంచి బాదుడే బాదుడు. నిత్యావసరాల ధరలు పెంచి బాదుడే బాదుడు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, విదేశీ విద్య, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, వృద్ధులకు రావాల్సిన పెన్షన్ కట్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు రావాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ కూడా కట్ చేశారని లోకేష్ దుయ్యబట్టారు.

### టీడీపీ పాలనలో సంక్షేమానికి పెద్దపీట

సంక్షేమానికి చిరునామా టీడీపీ. ఆనాడు ఎన్టీఆర్ రూ.2కే కేజీ బియ్యం, రైతులకు రూ.50కే హార్స్‌పవర్ మోటార్ ఇచ్చారు. చంద్రబాబు దీపం పథకం, అన్నదాత సుఖీభవ లాంటి అనేక పథకాలు తీసుకు వచ్చారు. దేశంలోనే 100 సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. ప్రజలు పడుతున్న కష్టాలు పాదయాత్రలో చూశా. అందుకే చంద్రబాబు-పవన్ కలిసి సూపర్ -6 హామీలు ప్రకటించారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం. ప్రతి ఏడాది డీఎస్సీ ద్వారా ఉపాధ్యాపోస్టులు భర్తీ చేస్తాం. 5 ఏళ్లలో ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీ చేసే బాధ్యత టీడీపీ-జనసేన తీసుకుంటుంది. ఉద్యోగం రాని వారికి అప్పటివరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఇస్తాం, ఇద్దరుంటే రూ.30వేలు, ముగ్గురుంటే ఏడాదికి రూ.45 వేలు మన ప్రభుత్వం ఇస్తుంది. రైతుల్ని ఆదుకునేందుకు ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం, ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు ఇచ్చి ఆదుకునే బాధ్యత టీడీపీ-జనసేన తీసుకుంటుంది. ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతోంది మన ప్రభుత్వం. ఆర్టీసీ బస్సుల్లో తెలుగు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని లోకేష్ చెప్పారు.

### పరిశ్రమలు తీసుకుస్తాం

అనంతకు కియా మాదిరిగా ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తీసుకుస్తాం. సెజ్ ఏర్పాటు చేసి కియా మాదిరిగా పెద్ద పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికులకే ఉద్యోగులు ఇస్తాం. ఇవన్నీ చేయాలంటే టీడీపీ-జనసేన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

### అన్ని లెక్కలు తేలుస్తాం

ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్. మూడు రాజధానులు పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. ఉత్తరాంధ్రను దోచుకునేందుకు మూడు కుటుంబాలకు లైసెన్స్ ఇచ్చారు. మొదటి కుటుంబం బొత్స, రెండో కుటుంబం విజయసాయిరెడ్డి, మూడో కుటుంబం పేరు వైవీ సుబ్బారెడ్డి. వీరంతా పందికొక్కుల్లా దోచుకుంటున్నారు. ఎక్కడ భూమి, చెరువు కనిపించినా కబ్జా చేస్తున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాకు ఉత్తరాంధ్రను కేంద్రంగా మార్చారు. రెండు నెలలు ఆగితే అన్ని లెక్కలు తేలుస్తామని లోకేష్ అన్నారు.

### పేటీఎం కుట్రలను తిప్పికొట్టాలి

చంద్రబాబును ఆనాడు అక్రమంగా రిమాండ్‌కు పంపిస్తే నాకు మొదట ఫోన్ చేసింది పవనన్న. మీకు అండగా నిలబడతానని, ఏం కావాలన్నా ఒక్క ఫోన్ చాలని చెప్పారు.

చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పవన్ రాష్ట్రానికి వస్తుంటే అయన విమానానికి పర్మిషన్ క్యాన్సిల్ చేసింది ప్రభుత్వం. రోడ్డు మార్గంలో రావాలని ప్రయత్నిస్తే ఏపీ బోర్డర్ లో 3 గంటలు ఆపేశారు. అందుకే సైకో జగన్ ను తరిమికొట్టాలని చంద్రబాబు-పవన్ నిర్ణయించుకున్నారు. టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీఎం బ్యాచ్ ప్రయత్నిస్తోంది. అప్రమత్తంగా ఉండాలి. వారి కుట్రలను తిప్పి కొట్టాలి. కార్యకర్తలందరూ ప్రతి గడపకు వెళ్లి సూపర్-6 కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి బాగా తీసుకెళ్లిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. ఎవరు పని చేశారో లేదా నాకు ఫోన్ లో తెలిసిపోతుంది. నా చుట్టూ కాకుండా ప్రజల్లో తిరిగితే.. నేనే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తా. సీనియర్లను, జూనియర్లను అందరినీ గౌరవమిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. రాబోయే ఎన్నికల్లో టీడీపీ -జనసేన ప్రభుత్వం ఏర్పాటుకు కలసికట్టుగా పనిచేయాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

### వెయ్యి కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

నేను మంత్రిగా ఉన్నప్పుడు నెల్లిమర్ల ఎమ్మెల్యేగా ఉన్న నారాయణస్వామినాయుడు నా దగ్గరకు వచ్చి అనేక ప్రాజెక్టులు శాంక్షన్ చేయించుకున్నారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో లో వెయ్యి కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. సీసీ రోడ్లు, టిడ్కో ఇళ్లు, బీటీ రోడ్లు, బ్రిడ్జిలు, సాగునీటి ప్రాజెక్టులు కట్టాం. ఈ ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేశారా, ఒక్క రోడ్డు వేశారా, ఒక్క కుళాయి ద్వారా తాగునీరు అందించారా అని లోకేష్ ప్రశ్నించారు.

### తప్పుడు కేసులు

రామతీర్థంలోని రాముడి అలయంలో రాముడి విగ్రహం తలనరికి వేసింది ఈ సైకో ప్రభుత్వ హయాంలోనే. ఎంతో బాధాకరం. ఆనాడు ఎలా జరిగిందని తెలుసుకోవడానికి చంద్రబాబు వస్తే ఇబ్బంది పెట్టి లారీలతో అడ్డుకున్నారు. టీడీపీ పోరాడితే మా కార్యకర్తలపైనే కేసులు పెట్టారు. సూరిబాబుని తీసుకెళ్లి సీఐ, డీఎస్పీ చితకబాదారు. అయన సరిగా నడిచే పరిస్థితి లేదు. ఆ సూరిబాబుకి నేను హామీ ఇస్తున్నా. రెండు నెలలు ఓపిక పట్టండి. చట్టాలు అతిక్రమించిన పోలీసు అధికారులపై జ్యుడీషియల్ విచారణ జరిపి జైలుకు పంపిస్తాం. టీడీపీ కార్యకర్తల జోలికి రావాలంటే కారిపోయేలా చేస్తానని లోకేష్ హెచ్చరించారు.

### అడుగడుగునా దోపిడీ

నెల్లిమర్ల ఎమ్మెల్యే అప్పలనాయుడు, ఆయన కొడుకు మణిదీప్ ఇక్కడ ఉన్న మైన్‌లన్నీ కాజేస్తున్నారు. కొండలను పిండేస్తున్నారు, ఇసుకను కూడా వదిలిపెట్టడం లేదు. పేద ప్రజల భూములు కూడా వారి పేర్లపై మార్పించుకుంటున్నారు. అధికారులు చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం. జగన్ భోగాపురం ఎయిర్‌పోర్ట్ కు మళ్లీ శంకుస్థాపనకు వచ్చినప్పుడు జెట్టీ ఏర్పాటు చేస్తామని చెప్పి విస్మరించారు. టీడీపీ-జనసేన వచ్చిన తర్వాత రెండేళ్లలో జెట్టీ ఏర్పాటుచేస్తాం. గతంలో మత్స్యకారులకు పడవలు, వలలు ఇచ్చాం. స్కూటర్లు, ఐస్‌బాక్స్ లు ఇచ్చాం. మేం వస్తే సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. తారకరామా రిజర్వాయర్ పూర్తిచేస్తాం. భోగాపురం విమానాశ్రమానికి భూములు ఇచ్చిన వారికి న్యాయం చేస్తాం. సీతమ్మ చెరువును మినీ రిజర్వాయర్ చేస్తాం. మూతపడిన జూట్ మిల్లును తెరిపిస్తాం. పెండింగ్ లో ఉన్న టిడ్కో ఇళ్లను వంద రోజుల్లో పూర్తిచేసి లబ్ధిదారులకు ఇస్తామని లోకేష్ చెప్పారు.



పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### విధ్వంస తాండవం!

కెరటం- తీరాన్ని తాకితే వినోదం. తీరాన్ని దాటితే విధ్వంసం.

ప్రజలు తెలివైన అమాయకులు. ఎవరి జీవితం వాళ్ల చేతుల్లోనే ఉందనుకుంటారు. తామే కర్త కర్మ క్రియ అన్న భ్రాంతిలో బతుకుతారు. తమకు తెలియకుండా -తమ జీవితాలను వేరెవరో నడిపించారన్న స్పృహ మాత్రం ఐదేళ్లకొక్కసారే ఒక్కరోజే కలుగుతుంది. ఆ రోజే -ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపే పోలింగ్ రోజు. ఐదేళ్లలో తమ జీవితాలను చటుక్కున మార్చే నాయకుడెవరన్న ఆలోచన అప్పుడు రేకెత్తుతుంది. తాము బతుకుతున్న ప్రాంతాన్నో, ప్రాంతాల సమూహమైన రాష్ట్రాన్నో ముందుకు తీసుకెళ్లి.. తమ జీవితాన్ని ఉద్ధరించే నాయకుడిని వెతుక్కుంటారు. ఆలోచిస్తూనే -ఓటేస్తారు. ఆలోచన సరైనదైతే -వినోదం. అటూ ఇటూ అయితే -విధ్వంసం.

ప్రజాస్వామ్యంలో ప్రజలు 'విధ్వంసం' కాంక్షించి ఓటు వేస్తారా? ఏ ప్రజాస్వామికుడైనా చెప్పే సమాధానం కానేకాదనే. -ఏప్రిల్ 11, 2019 ఎన్నికల పోలింగ్ రోజున నవ్యాంధ్ర ప్రజలూ అలా సమాధానపడే ఓటు వేశారు. ఉజ్వల భవిష్యత్తునే కాంక్షించారు. కాకపోతే -ఆలోచనే అటూ ఇటూ అయ్యింది. అనూహ్యబలంతో గద్దెనెక్కే అవకాశం జగనుకు చిక్కింది. నిరంతరం నేరపూరిత ఆలోచనలతో రగిలే నియంతకు -ప్రజాభీష్టం తలకెక్కలేదు. అతని తలంపులో వినాశనమే కదలాడింది. ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాలనకు ప్రజలిచ్చిన పేటెంట్ హక్కుకు పదును పెట్టాడు. ప్రజాస్వామ్య పీఠంపైకి వచ్చిన కొత్త ప్రభువులా -నియంత శాసనాలకు రూపకల్పన చేశాడు. అలా -జూన్ 2, 2019నుంచీ ఆంధ్రలో విధ్వంస రచనకు బీజాక్షరాలు పద్దాయి. అవి మొదటిగా 'ప్రజావేదిక'ను తేరిపార చూశాయి.

పాలితుల అభీష్టానికి అభివృద్ధిని మేళవించి ముందుకు నడిపేవాడూ, నడిచేవాడే -నాయకుడు. ప్రజలతో కలిసి నడవడం తెలిసిన చంద్రబాబు, 2017లో పాలనా సౌలభ్యం కోసం 8 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన పవిత్ర నిర్మాణమే -ప్రజావేదిక. ముందే రాష్ట్రానికి మరణ శాసనం రాసి గద్దెనెక్కిన కొత్త ప్రభుత -విధ్వంసపు తొలి అడుగు ఆ ప్రజావేదిక నుంచే మొదలైంది. రాజకీయ మర్యాదను మట్టిగలిపి.. ప్రత్యర్థి సహృదిపై ఉక్కుపాదం మోపడానికి.. ముఖ్యమంత్రి హోదాలో జగను చేసిన తొలి సంతకం ఆ విధ్వంస దస్త్రంపైనే. అలా -ప్రజావేదిక నేలకొరిగింది. ప్రజాకాంక్ష కుత్తుక తెగిపడింది. ఓ నియంత అహానికి పరాకాష్ట ఉదంతమది. ప్రగతిని, ప్రజాభీష్టాన్ని గాలికొదిలేసి -ఆ నియంత సాగించిన అప్రతిహత విధ్వంస పర్యావసానమే.. ఈ రోజు ఆంధ్రలో వినిపిస్తున్న శ్మశాన శోకం. ప్రజలిచ్చిన అధికారమదంతో -నియంత జగను మోపిన మలిపాదం.. రాజధాని అమరావతి గుండెల మీద.

అమరావతి విధ్వంసం. జగన్‌రెడ్డి నివాసం తాడేపల్లి ప్యాలెస్ కూతవేటు దూరంలోని ఇప్పటం గ్రామం విధ్వంసం. ఆంధ్ర అన్నపూర్ణేనన్న భావనను సుస్థిరం చేయగల పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం. కనీస మరమ్మతులకు నోచుకోని రహదారుల విధ్వంసం. అక్రమార్జనకు పాల్పడి ఇసుక, గనులు, సహజ వనరుల విధ్వంసం. పారిశ్రామికరంగ విధ్వంసం. ఆర్థిక విధ్వంసం. పాలనా వ్యవస్థల విధ్వంసం. నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్య విధ్వంసం. ఐదేళ్లలో అవధులు లేని విధ్వంసం. ఓ నియంత దుష్పరిపాలన పర్యావసానంగా.. భవిష్యత్తువట్ల నవ్యాంధ్ర సగటు మనిషి ఆశ, నమ్మకం విధ్వంసమైంది. పేదలు, బడుగు, బలహీనవర్గాలు జీవచ్ఛవాలయ్యాయి. నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ తరుణంలో ఎన్నికలు ముంచుకొస్తున్నాయి.

మనిషి ఆశా జీవి. నేటి కష్టాలు ఎల్లకాలం ఉండవు. రేపనేది ఒకటుంటుంది. అది బాగుంటుంది. ఆ ఆశతోనే మనిషి జీవిస్తాడు. ఆ ఆశే పల్లకిని మోసుకొస్తుంది. ప్రజలు -తెలివైన అమాయకులే. కాని -గుండెమండితే అమాయకత్వాన్ని మించి జాలిచూపించే కారుణ్యమూర్తులేం కాదు. అందుకే -జగన్‌రెడ్డి విధ్వంసంతో నేటి బ్రతుకు, రేపటి ఆశ అంధకారమైన సందర్భంలో వెలుగు దివ్వెను వెతుకుతున్నారు. బతుకు తీరంమీద బలంగా కాలు మోపాలన్న సంకల్ప యోచనతో ఉన్నారు. వాళ్లు వెతుకుతున్న వెలుగు దివ్వె, స్థిరమైన సంకల్పానికి -స్పష్టమైన రూపంగా కనిపిస్తున్న నాయకుడే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. నియంత బాధిత సమూహానికి ఏకైక ఆశాజ్యోతి. అయనతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేతులు కలపటం రాష్ట్ర ప్రజలకు కొత్త ఊపిరి. పంచవర్ష ప్రణాళికగా సాగిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విధ్వంసక రచనకు సీనియర్ పాత్రికేయులు ఆలపాటి సురేష్ విశ్వసనీయమైన అక్షరరూపం కల్పించారు. 'విధ్వంసం' పేరిట 572 పేజీల పుస్తక రూపకల్పన చేశారు. 185 అంశాలతో విడుదలైన పుస్తకాన్ని నవ్యాంధ్ర ప్రజల భవితపట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ చదవాలి. గత ఎన్నికల్లో జగన్ రెడ్డికి మద్దతిచ్చిన ఏ ఒక్కరూ తిరిగి ఆ పొరపాటు చేయరు. అప్పుడే -ఆంధ్ర అభివృద్ధిపై చారిత్రక సంతకం పడుతుంది.

## మాటకు మాట



**2035 నాటికి ఏకంగా మన పిల్లలు ఐబీలో పరీక్షలు రాసే స్థాయికెళ్తారు.**

- జగన్మోహన్ రెడ్డి



**కామన్ మ్యాన్:**

అంటే.. అప్పుడుదాకా చదువులు చట్టుబండలన్న మాట. నీ సొమ్మేంపోయిందీ.. జేబీలు ఖాళీ చేయడానికి ఐబీలన్నా తెస్తావ్. ఓబీలన్నా తెస్తావ్. సరేగానీ, ఈమధ్య అస్తమానూ 2035 ఫిగర్ మాట్లాడుతున్నావ్. మరో పదేళ్లు సీట్లో తిష్టేసేద్దామనే. చట్టుబండలైన చదువు సంగతి నీకెందుకుగానీ, పవర్లోకొచ్చాక బాబు చూసుకుంటాడు. దిగిపోయేకా నువ్వు చెయ్యాల్సిన ముఖ్యమైన పనేంటంటే.. అచ్చంగా నాలుగు ముక్కలు స్వచ్ఛమైన తెలుగు నేర్చుకో. పలకా బలపం తీసుకుని ప్యాలెస్ పీదరుగుమీద కూర్చుని అక్షరాలు దిద్దుకో. అలాగే... -పదేపదే షెంద్రబాబు, షంక్షేమం, షుపరిపాలన లాంటి మాటలు పలకడం మానెయ్. ముషిముషిగా నవ్వడం కూడా మానెయ్. చూళ్లేక, విన్లేక చస్తున్నాం.

### జగన్ పాలనలో

# సంక్షేమం.. సర్వనాశనం

అణగారిన వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించడమే అసలైన సంక్షేమం. సంక్షేమం అనే పదానికి ఆయువు పోసిన నాయకుడు అన్న నందమూరి తారక రామారావు. కూడు గూడు గుడ్డ నినాదంతో సంక్షేమ పథకాలను ప్రారంభించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆర్థికాభివృద్ధి, సామాజిక గౌరవం పొందేలా చేయాలని తలిచారు. తన పాలనలో అమలు చేసి చూపించారు. సొంత కాళ్లపై నిలబడేలా చేసినపుడే సంక్షేమానికి అర్థమని నమ్మారు. విద్య, ఉద్యోగం, ఉపాధికి అధిక ప్రాధాన్యమిచ్చారు. పేదరికమే అర్హతగా సాధికారతతో కూడిన సంక్షేమ పథకాలు అమలు చేసి చూపారు. కానీ, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సంక్షేమాన్ని చట్టుబండలు చేశారు. దశాబ్దాలుగా అమలవుతున్న పథకాలను ప్రత్యేకంగా చూపుతున్నారు. నవరత్నాలనే గులక రాళ్లను చూపించి అదే సంక్షేమం అంటూ దగా చేస్తున్నారు. నవరత్నాల ద్వారా రూ.10 ఇచ్చి పన్నులు, ధరలు, ఛార్జీలు పెంచి రూ.100 కొట్టేస్తూ అదే సంక్షేమం అంటున్నారు.





- సంక్షేమానికి నాంది పలికిందే తెలుగుదేశం
- కూడు గూడు గుడ్డతో ఎన్టీఆర్ సంక్షేమ విప్లవం
- ఉత్పాదక దిశగా రూపు మార్చిన చంద్రబాబు
- విద్య, ఉద్యోగం, ఉపాధికి తోడ్పాటుగా సంక్షేమం
- టీడీపీ తెచ్చిన 130 పథకాలపై జగన్ వేటు
- బడుగుల కాళ్లు విరిచి కట్టు కట్టేలా సంక్షేమం

**టీడీపీ హయాంలో సంక్షేమం కోసం చేసిన ఖర్చు**

| సంవత్సరం | మొత్తం బడ్జెట్ | సంక్షేమ ఖర్చు | శాతం |
|---|---|---|---|
| 2014-15 | 1,11,824 | 19,133 | 17 |
| 2015-16 | 1,13,049 | 18,573 | 16 |
| 2016-17 | 1,35,688 | 26,024 | 19 |
| 2017-18 | 1,56,999 | 31,933 | 20 |
| 2018-19 | 1,91,063 | 34,792 | 18 |
| మొత్తం | 7,08,623 | 1,30,458 | 19 |

**వైసీపీ హయాంలో సంక్షేమం కోసం చేసిన ఖర్చు**

| సంవత్సరం | మొత్తం బడ్జెట్ | సంక్షేమ ఖర్చు | శాతం |
|---|---|---|---|
| 2019-20 | 2,27,974 | 43,790 | 19 |
| 2020-21 | 2,24,789 | 40,000 | 17 |
| 2021-22 | 2,29,779 | 37,000 | 16 |
| 2022-23 | 2,57,257 | 31,500 | 12 |
| 2023-24 | 2,79,279 | 40,385 | 14 |
| మొత్తం | 12,19,078 | 1,92,675 | 15.8 |

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళ, రైతులకు చెందిన 130 సంక్షేమ పథకాలను రద్దు చేశాడు. పన్నుల బాదుడు, ఛార్జీల మోతతో ఐదేళ్లలో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడు. రూ.1.14 లక్షల కోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించాడు. వెయ్యి మందికి పైగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను హతమార్చారు. వేలాది మందిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. తప్పుడు కేసులతో వేధించారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల కబ్జాకు కుట్ర చేస్తున్నాడు.

**(పక్కనున్న బాక్స్‌లో తెదేపా సంక్షేమ ఖర్చు పట్టిక చూడొచ్చు)**

టీడీపీ ఐదేళ్ల కాలంలో రూ.7.08 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేస్తే అందులో 19 శాతం బడ్జెట్ సంక్షేమానికి ఖర్చు చేశారు. ఆ నిధుల్ని బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగు పర్చేందుకు ఉపయోగించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ద్వారా కార్పొరేట్ స్కూళ్లలో చదివించారు. జగన్ రెడ్డి దాన్ని రద్దు చేయడమే కాకుండా.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి చీవాట్లు తిన్నారు. స్టడీ సర్కిల్స్ ద్వారా యువత ఉద్యోగాలకు శిక్షణ ఇచ్చారు. విదేశీ విద్య అందించారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా టెక్నికల్ ట్రైనింగ్ ఇచ్చి లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారు. కార్పొరేషన్ల ద్వారా లక్షలాది మందికి సబ్సిడీతో కూడిన రుణాలిచ్చి స్వయం ఉపాధి కల్పించారు. డ్రైవర్లకు కార్లు, ఇతర వాహనాలు కొనుగోలు చేసి ఓనర్లుగా మార్చారు. పారిశ్రామిక వాడల్లో సబ్సిడీ ధరకు భూములిచ్చి, పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటునిచ్చారు.

బీసీలకు రాష్ట్రవ్యాప్తంగా 1187 బీసీ కమ్యూనిటీ హాళ్లకు రూ.167.47 కోట్లు, 13 బీసీ భవనాలకు రూ.56.45 కోట్లు వెచ్చించారు. ఆదరణ పథకం కింద 4.20 లక్షల మందికి 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందించారు. 4.02 లక్షలమందికి రూ.3700 కోట్లను స్వయం ఉపాధి రుణాలుగా ఇచ్చారు. విద్యుత్ సబ్సిడీలిచ్చారు. ప్రత్యేకంగా సామాజిక వర్గాల వారీగా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశారు. చేనేతలకు మగ్గాలు కొనుగోలు చేసిచ్చారు. మత్స్యకారులకు వలలు పడవలు కొనుగోలు చేసిచ్చారు. రజకులకు దోబీ ఘాట్లు నిర్మించారు. నాయీ బ్రాహ్మణులకు సంగీత పాఠశాలలు, సెలూన్లకు సదుపాయాలు కల్పించారు. ఆయా వర్గాలు సొంత కాళ్లపై నిలబడేందుకు కావాల్సిన స్థాయిలో తోడ్పాటు అందించారు. దళిత గిరిజనులకు 3000 ఎకరాలు భూమి కొనుగోలు చేసి ఇచ్చారు. 5వేలకు పైగా ఇన్నోవా కార్లు, ప్యాసింజర్ వాహనాలు, ట్రాక్టర్లు సబ్సిడీతో అందించి యజమానుల్ని చేశారు. 2.74 లక్షల మందికి స్వయం ఉపాధి రుణాలిచ్చారు. 2,66,740 మందికి జీవనోపాధి కల్పించారు. రూ.337 కోట్లతో ఎస్సీ కాలనీల్లో తాగునీటి సదుపాయాలు కల్పించారు. 25 లక్షల ఎస్సీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించారు. దళిత కాలనీల్లో 5384 కిలోమీటర్ల సిమెంటు రోడ్లు వేశారు. ఏకలవ్య మోడల్ స్కూల్స్ నిర్మించారు. తాగునీటి పథకాలు, రోడ్లు నిర్మించారు. మైనార్టీలకు హజ్ హౌస్‌లు, షాదీ ఖానాలు, మసీదులు, ఈద్గాలు, కబరిస్తాన్‌లను నిర్మించి ఇచ్చారు. దుకాన్ మకాన్ పథకంలో షాపుతో కూడిన ఇళ్లు కట్టించి అందించారు. మొత్తంగా 9 లక్షల మందికి కార్పొరేషన్ రుణాలు, 6 లక్షల మందికి నిరుద్యోగ భృతి, స్టడీ సర్కిల్స్ ద్వారా శిక్షణలాంటి ఎన్నో కార్యక్రమాలు తెలుగుదేశం ప్రభుత్వంలో అమలయ్యాయి. కానీ జగన్‌రెడ్డి అన్ని పథకాలు, సబ్సిడీలు రద్దు చేసి.. సంక్షేమానికి ఎంతో ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడు.

**(పక్కనున్న బాక్స్‌లో వైసీపీ సంక్షేమ ఖర్చు పట్టిక చూడొచ్చు)**

పైన చూపిన పట్టిక ప్రకారం జగన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో రూ.12 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ఖర్చు చేసినా.. సంక్షేమానికి ఖర్చు చేసింది కేవలం 15 శాతం మాత్రమే. స్వయం ఉపాధి పథకాలు లేవు. విద్యా పథకాలు రద్దు చేశారు. ఉపాధి పథకాలు దూరం చేశారు. చేతి వృత్తుల వారికి పైసా ప్రయోజనం లేదు. బీసీలకు 56 కార్పొరేషన్లు, దళితులకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా ఏ ఒక్క కార్పొరేషన్ నుంచీ రూపాయి ఖర్చు చేయలేదు. చివరికి ఛైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోడానికి కుర్చీ కూడా ఏర్పాటు చేయలేదు. చంద్రబాబు భూమి కొనుగోలు కార్యక్రమం కింద దళితులకు 3000 ఎకరాలు కొనుగోలు చేసి యజమానులుగా మార్చారు. జగన్ రెడ్డి ఇళ్ల పట్టాల పేరుతో 5000 ఎకరాల దళితుల అసైన్డ్ భూముల్ని లాక్కున్నారు. బీసీలకు చెందిన 8వేల ఎకరాలు లాక్కున్నారు. రేషన్, పెన్షన్‌లాంటి పథకాల ఖర్చును కూడా ఆయా వర్గాల సబ్ ప్లాన్ ఖర్చుల్లో చూపిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా సమాధానమిచ్చింది. విద్యా పథకాల ఖర్చుల్ని విద్యాశాఖ బడ్జెట్లో, రైతు పథకాల బడ్జెట్‌ని వ్యవసాయ శాఖ బడ్జెట్, ఇలా ఒకే వ్యయాన్ని రెండు చోట్లా చూపి ఎక్కువ ఖర్చు చేసినట్లు చూపుతున్నారు. ఆయా వర్గాల సబ్ ప్లాన్ ఖర్చుల్లో మాయాజాలం చేశారు. ఏ గ్రామంలోనూ సెంటీమీటర్ రోడ్డేసిన దాఖలాలు లేవు. అభివృద్ధి కోసం రూపాయి ఖర్చు చేసిందీ లేదు. మరి ఈ బడ్జెట్, తెచ్చిన అప్పులు, ముక్కు పిండి వసూల్ చేసిన పన్నుల మొత్తం ఏమైంది? ఆ నిధులన్నీ ఎటు పోయాయి? సంక్షేమం ముసుగులో జగన్ రెడ్డి దోచుకున్నారు. దోపిడీ తప్ప ఏ ఒక్క వర్గంలోని ప్రజల జీవితాలకూ భరోసా ఇవ్వలేకపోయారు. నాడు చంద్రబాబు బడుగు బలహీన వర్గాల వారిని యజమానుల్ని చేసేలా కార్యక్రమాలు అమలు చేశారు. నేడు జగన్‌రెడ్డి ఆ యజమానుల్ని కూడా ధరల బాదుడు, పన్నుల పోటుతో రోడ్డున పడేశాడు.

జగన్ రెడ్డి మార్క్ సంక్షేమానికి చిన్న ఉదాహరణ.. ఆటో డ్రైవర్లకు రూ.10వేలు ఇస్తూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి, గుంతల రోడ్లు, జరిమానాలు, మద్యం రూపంలో వారి నుండి లక్ష లాక్కుంటున్నాడు. సంక్షేమాన్ని సర్వ నాశనం చేసి.. ఎంతో చేసేశానని చెప్పుకోవడం ఆశ్చర్యకరం.

-సంతోష్

చైతన్యరథం

## చంద్రబాబు నివాసంలో
# రాజశ్యామల యాగం



ఉండవల్లి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి ఉండవల్లి నివాసంలో శుక్రవారం రాజశ్యామల యాగం చేపట్టారు. ఈ యాగం మూడు రోజుల పాటు జరగనుంది. ఇందులో భాగంగా మొదటి రోజు జరిగిన పూజా కార్యక్రమాలు, యాగ క్రతువులో చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి పాల్గొన్నారు. 50మంది రిత్విక్కులు యాగ నిర్వహణలో పాల్గొన్నారు. రాజశ్యామల యాగంలో భాగంగా మూడు రోజుల పాటు పలు రకాల పూజలు, క్రతువులు నిర్వహించనున్నారు. ఆదివారం పూర్ణాహుతితో యాగం ముగియనుంది.







# కలలో కూడా చంద్రబాబే!

## విజయనగరంలో జగన్‌పై లోకేష్ విసుర్లు

- బాబంటే అభివృద్ధి.. జగన్ అంటే జైలు
- పెద్ద అవినీతి స్టార్ జగన్
- వైసీపీ నేతలు తిన్నదంతా కక్కిస్తాం
- మచ్చలేని అశోక్ గజపతిరాజును అవమానించారు



విజయనగరం: జగన్‌కు చంద్రబాబు భయం పట్టుకుంది.. రాత్రి కలలో కూడా చంద్రబాబే కనిపిస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. విజయనగరంలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెడితే ఆయన చేసిన మంచి పనులు బయటకు వచ్చాయి.. ఆయనవల్ల తెలుగుజాతికి జరిగిన మేలు గుర్తుకు వచ్చింది.. జగన్ జైలులో పెడితే ఆయన చేసిన అవినీతి బాగోతాలు బయటకు వచ్చాయన్నారు. 14 ఏళ్ల సీఎంగా, 15 ఏళ్ల ప్రతిపక్ష నేతగా, 8 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన చంద్రబాబును ఏ తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్ట్ చేశారు. స్కిల్ డెవలెప్మెంట్ కేసులో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అన్నారు. తర్వాత రూ.3 వందల కోట్లు, ఇప్పుడు రూ.27కోట్ల అవినీతి అంటున్నారు. చంద్రబాబును అరెస్టు చేసి అవినీతి మరక అంటించాలని చూశారు. చంద్రబాబుది పోలవరం రేంజ్... జగన్ ది పిల్లకాలువ రేంజ్. చంద్రబాబును చూస్తే కియా గుర్తొస్తే... జగన్‌ను చూస్తే కోడికత్తి గుర్తొస్తుంది. చంద్రబాబును చూస్తే పరిశ్రమలు గుర్తొస్తాయి...జగన్ చూస్తే బూమ్ బూమ్, ఆంధ్రాగోల్డ్ గుర్తొస్తాయి. చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్.. జగన్‌రెడ్డి అంటే చంచల్‌గూడ జైలుకు బ్రాండ్. ఆయన కుటుంబ జైలు అది. ఆయన బాబాయి భాస్కర్‌రెడ్డి కూడా చంచల్ గూడ జైలులోనే ఉన్నారు. చంద్రబాబు ముందు చూపున్న విజనరీ..జగన్ ప్రిజనరీ అని లోకేష్ ఎద్దేవా చేశారు.

### అవినీతి స్టార్ జగన్

జగన్ ఒక అవినీతి స్టార్. జగన్ ఏ పనిచేసినా ఓ స్కాం దాగి ఉంటుంది. సెంటు స్థలాల పేరుతో 7వేల కోట్లు కొట్టేశారు. లెవలింగ్ పేరుతో 2200 కోట్లు దోచేశారు. టీడీపీ వచ్చిన తర్వాత వడ్డీతో సహా ఆ సొమ్ము కక్కిస్తాం. జగనన్న ఇళ్లు చేతితో తాకితేనే కూలిపోయే పరిస్థితి ఉంది. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెరుగైన టెక్నాలజీతో ఇళ్లు కట్టిస్తామని లోకేష్ హెచ్చరించారు.

### మచ్చలేని అశోక్‌ను అవమానించారు

జగన్ కేసుల్లో నిందితుడు విజయసాయిరెడ్డి. అన్ని కేసుల్లో ఏ2... ఇతను నిజాయితీపరుడు, మచ్చలేని అశోక్ గజపతిరాజును అవమానించాడు. అశోక్ గజపతిరాజు మాన్సాస్ ట్రస్టు ద్వారా అనేక సేవలందించారు. దేశంలోనే అద్భుతమైన సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ మాన్సాస్ ట్రస్టు. దాన్ని బలవంతంగా లాక్కునేందుకు పిల్లిగడ్డం విజయసాయిరెడ్డి ప్రయత్నించాడు. ఈ వేదిక నుండి విజయసాయిరెడ్డికి చెబుతున్నా.. మీరు చేసిన దానికి రెట్టింపు చేసి ఎందుకు అశోక్ జగపతిరాజుతో పెట్టుకున్నానా అని భయపడేలా చేస్తా.

నిరుపేద కుటుంబాలకు మాన్సాస్ ట్రస్టు అండగా నిలబడింది. మీసాల గీత, అశోక్‌గజపతి రాజు విజయనగరాన్ని అభివృద్ధి చేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గోస్తని-చంపావతి నదుల నుండి నీళ్లు తీసుకొచ్చాం. డబుల్ రోడ్లు, ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిలు నిర్మించాం. 30 పడకల మహారాజా ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా మార్చాం. ఇండోర్ స్టేడియం కట్టాం. కానీ మీరేంచేశారు.. తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీరభద్రస్వామి అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా విజయనగరాన్ని మార్చారు. అవినీతి రాజు ఎవరు అంటే కోలగట్లను చూపిస్తారు. ప్రభుత్వ భూములు లాక్కుని పార్టీ కార్యాలయం కట్టుకున్నారు. సెంటు పట్టాలంటూ రూ.15 లక్షలకు ఎకరా కొని రూ.38 లక్షలకు ప్రభుత్వానికి అమ్మారు. 2 నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది, తిన్నదంతా కక్కిస్తాం. కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టించాడు ఈ కోలగట్ల వీరభద్రస్వామి. అశోక్ గజపతిరాజుపై 3 కేసులు పెట్టించారు. ఆయన ఎప్పుడూ ఒకరిని కించపరిచి మాట్లాడే వ్యక్తి కాదని లోకేష్ అన్నారు.

### గంజాయికి అడ్డాగా..

విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ అనంతబాబు కలిసి విజయనగరాన్ని గంజాయికి అడ్డాగా మార్చారు. మహిళలు జాగ్రత్తగా ఉండాలి...కుటుంబాలను గంజాయి నాశనం చేస్తుంది. గంజాయి వల్ల లక్షల కుటుంబాలు నాశనం అయ్యాయి. టీడీపీ ప్రభుత్వం వచ్చాక గంజాయికి ఫుల్ స్టాప్ పెడతాం. గతంలో టీడీపీ ఎమ్మెల్యే... ప్రస్తుతం ఈ ఎమ్మెల్యే ఎలా పని చేస్తున్నారో మీరు చూస్తున్నారు. మన ప్రభుత్వం వచ్చాక పోలవరం పూర్తి చేస్తాం..గోదావరి నీళ్లను ఈ ప్రాంతానికి తీసుకొస్తాం. భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేసి స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఈ ప్రాంతంలో క్యాన్సర్ వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ జిల్లాతో పాటు రాష్ట్రంలో కూడా క్యాన్సర్ ఆసుపత్రిని తీసుకొస్తాం.

విజయనగరం జిల్లాకు జగన్ 50 హామీలు ఇచ్చారు. భోగాపురం ఎయిర్ పోర్ట్, రామతీర్థం ప్రాజెక్టు, గోస్తనీ-చంపావతి నదుల అనుసంధానం చేస్తానని చెప్పి చేయలేదు. రామభద్రాపురం, పెద్దగడ్డ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి చేయలేదు. పాలేరు నదిపై డ్యాం నిర్మాణం, స్వర్ణముఖి-చిట్టిగడ్డపై బ్రిడ్జిపై నిర్మిస్తామన్నారు. ఏమైనా చేశారా? విజయనగరం జిల్లాను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ. ఏ రోడ్డు, భవనం చూసినా టీడీపీ నిర్మించినవే. ఆసుపత్రులు, టూరిజం ప్రాజెక్టులు, సాగు-తాగునీటి ప్రాజెక్టులు కట్టాం. భోగాపురం విమానాశ్రయానికి భూసేకరణ చేశాం. నిరుపేదలకు టిడ్కో ఇళ్లు కట్టించి ఇచ్చామని లోకేష్ అన్నారు.

# రాముడి విగ్రహం తలనరికిన సైకోలకు కటకటాలు తప్పవు!

- అమాయకులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తేస్తాం
- రామతీర్థం బాధితులకు యువనేత నారా లోకేష్ భరోసా





నెల్లిమర్ల: రాముడి విగ్రహం తలనరికిన సైకోలను జైలుకు పంపిస్తామని, అమాయకులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తేస్తామని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం రామ తీర్థం శంఖారావం సభకు హాజరయ్యే ముందు శుక్ర వారం రామతీర్థంలోని వైసీపీ బాధితులు యువనేత నారా లోకేష్‌ను కలిసి తమ బాధలను చెప్పుకున్నారు. మూడేళ్ల క్రితం రామతీర్థం గ్రామంలోని రాముడి విగ్ర హం తలను కొందరు అసాంఘికశక్తులు నరికివేశారు. ఆ సంఘటనతో తీవ్రంగా కలత చెందిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఈ ఆలయాన్ని సంద ర్శించారు. ఆ సందర్భంగా రామతీర్థంలో నిర్వహించిన సమావేశానికి నాయకత్వం వహించిన సువ్వాడ రవి శేఖర్‌తో పాటు మరో తొమ్మిది మందిపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిని హత్యచేసేందుకు ప్రయత్నించారం టూ తప్పుడు కేసులు బనాయించారు. అమాయకులైన స్థానికనేతలను ఒక నెలపాటు జైలులో పెట్టారు. వారి లో ఒక బాధితుడ్ని చిత్రహింసలకు గురిచేసి నేరాన్ని అంగీకరించేలా బలవంతం చేశారు. ఆ వ్యక్తి పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న తర్వాత మూడు నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చిందని బాధితులు యువనేత లోకేష్ ఎదుట ఆవేదన చెందారు. దీనిపై తీవ్రంగా స్పందించిన యువనేత లోకేష్... రాముడి విగ్రహం తల నరికిన అరాచశక్తులను పట్టుకోవడం చేతగాని దద్దమ్మ ప్రభుత్వం... అమాయకులపై కేసులు పెట్టడం దారుణమన్నారు. మరో 2 నెలలు ఓపిక పట్టండి. రాముడి తలనరికిన సైకోలతోపాటు వారి వెనుక ఉన్న శక్తులను కూడా ఎక్కడ ఉన్నా లాక్కొచ్చి కటకటాల వెనక్కిపంపుతాం, రామతీర్థంలో అమాయ కులపై పెట్టిన తప్పుడు కేసులను మన ప్రభుత్వం రాగానే ఎత్తేస్తామని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు.

## రాక్షస పాలన అంతానికే లోకేష్ శంఖారావం

### నెల్లిమర్ల టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల: రాక్షసపాలనను అంత మొందించ డానికే యువనేత నారాలోకేష్ శంఖారావం పూరించారని విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగా ర్రాజు అన్నారు. రామతీర్థంలో శుక్రవారం జరిగి న శంఖారావం సభలో బంగార్రాజు మాట్లా డుతూ జగన్ ప్రభుత్వ అరాచక విధానాలను ప్రశ్నించి నందుకు ముఖ్యనేతలపై తప్పుడు కేసు లు పెట్టి వేధి స్తున్నారని విమర్శించారు. గతంలో మండ ల ఎన్నికల సమయంలో అర్థంత రంగా కౌంటింగ్ ఆపేశారు, తర్వాత పోరాడి గెలిచాం. తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ ఈ నియోజకవర్గ ప్రజల కల. మన ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాజె క్టును పూర్తిచేసి తాగు, సాగునీటి కష్టాలు తీర్చాలి. ఉద్యోగాల్లేక వలసలు వెళ్లే పరిస్థితి నెలకొంది. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసు కోవాలి. చంద్రబాబు హయాంలో భోగాపు రం ఎయిర్‌పోర్టుకు భూసేకరణచేస్తే జగన్మోహ న్‌రెడ్డి అక్కడ ప్రజలను రెచ్చగొట్టారు. మన హయాంలో రెట్టింపు రేట్లు ఇచ్చి భూనిర్వాసితు లకు న్యాయంచేశాం. దుర్మార్గుడు జగన్ అధికా రంలోకి వచ్చాక 150 ఎకరాలను బినామీపేర్లతో రాసుకొని డబ్బులు కాజేశారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక న్యాయంచేయాలి. చంద్రబాబు, పవన్ నాయకత్వానికి రాష్ట్ర ప్రజలంతా మద్దతు పలకాలని బంగార్రాజు అన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి

*- జనసేన నాయకురాలు లోకం మాధవి*



నెల్లిమర్ల: రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని ప్రజలంతా ఏకమై తరిమి, తరిమి కొట్టాలని జనసేన నాయకురాలు లోకం మాధవి అన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం రామతీర్థంలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో ఆమె మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గంలో అభివృద్ధికి అవకాశమున్నా, దోపిడీపాలకుల కారణంగా వెనుకబాటు తనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు సాగు, తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. రామతీర్థసాగర్ పూర్తిచేసి నీటికష్టాలు తీర్చాలి. నియోజకవర్గంలో ఒకప్పుడు 80వేల ఎకరాలు సాగయ్యేది, ఈ రోజు 10వేల ఎకరాలు సాగవటమే గగనంగా మారింది. తోటపల్లి కాల్వలకు మరమ్మతులు లేక చుక్కనీరు రావడం లేదు. చెరువుల కబ్జాలు, భూకబ్జాలు, ఇసుక అక్రమ రవాణాపైనే దృష్టిపెట్టిన వైసీపీ నేతలు, గోస్తనీ-చంపావతి నదుల అనుసంధానాన్ని గాలికొదిలేశారు. వైసీపీ విధ్వంసకపాలనలో రైతులు కూలీలుగా మారాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 200 అడుగుల బోర్లు వేసినా నీరు రావడం లేదు. పడమటివలస, కొండపేట ప్రాంతాలు నీటికి ఇబ్బంది పడుతున్న పరిస్థితులను చూసి వైసీపీ ప్రభుత్వం తలదించుకోవాలి. జొన్నాల పంచాయితీ మన్యాలపేటలో కిడ్నీవ్యాధులతో చాలామంది బాధపడుతున్నారు. నీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండటంవల్ల అక్కడ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కానివాడలో ట్యాంకులు శుభ్రం చేయక ఇద్దరు పిల్లలు చనిపోయారు. మత్స్యకార గ్రామాల్లో ప్రజలు కూడా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఎవరో ఒకరు వచ్చి, ఏదో చేస్తారని నెల్లిమర్ల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. జగన్ మాయమాటలు నమ్మి 2019లో వైసీపీకి ఓటువేసి మోసపోయారు, రామతీర్థం రాముడి సాక్షిగా 2024లో టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం వచ్చి తీరుతుంది. పూసపాటిరేగ, భోగాపురం మండలాలకు తాగు, సాగునీటికి ఉద్దేశించిన రామతీర్థం సాగర్ ప్రాజెక్టును ప్రస్తుత పాలకులు గాలికొదిలేశారు. 2024లో వచ్చేది మన ప్రభుత్వమే, ప్రజలకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత మనదే. రాబోయే జనసేన - టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులకు, రైతులకు అండగా ఉంటుంది. యువతను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలువునా ముంచేసింది. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు నియోజకవర్గంలో పరిశ్రమలు రావాల్సి ఉంది. ఇక్కడ యువత కూడా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయాలి. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించిన వారిని సంక్షేమ కార్యక్రమాలు కట్ చేస్తామని బెదిరిస్తున్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక పేదల ఆర్థిక స్థితిగతుల్లో మార్పు రావాలని మాధవి ఆకాంక్షించారు.

## టీడీపీ-జనసేన ప్రభుత్వంలో 20లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం

- సమస్యలు విన్నవించిన డీఎస్సీ అభ్యర్థులకు లోకేష్ హామీ
- నిరుద్యోగులు, టీచర్లను జగన్ మోసం చేశారన్న డీఎస్సీ అభ్యర్థులు

విజయనగరం: ఏటా డీఎస్సీ నిర్వహిస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి నిరుద్యోగుల జీవితాలతో ఆదుకు న్నారని డీఎస్సీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం శంఖారావం సభలో యువనేత లోకేష్ ను శుక్రవారం కలిసి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. హామీ ఇచ్చిన విధంగా 23వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించకుండా జగన్‌రెడ్డి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా జాబ్ కేలండర్ విడుదల హామీపై మాటతప్పి మడమ తిప్పడంతో పాటు 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని చెప్పి జగన్ మోసం చేశారన్నారు. డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను సావధానంగా విన్న లోకేష్.. టీడీపీ-జనసేన ప్రభుత్వంలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తా మని హామీ ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో రెండు డీఎస్సీలు నిర్వహించి పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేశామన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా క్రమపద్ధతిలో జాబ్ నోటిఫికేషన్ లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో లక్షల ఉద్యోగాలు కల్పించామని, ఈ విషయాన్ని అసెంబ్లీలో స్వయంగా జగన్ అంగీకరించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విషయంలో రేషనలైజేషన్ కోసం 117 జీవో విడుదల చేయడం సరికాదన్నారు. పేదవారికి చదువు దగ్గరగా ఉండాలని, టీడీపీ-జనసేన ప్రభుత్వంలో మెరుగైన విద్యను అందిస్తామని తెలిపారు. నిరుద్యోగులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.









# ఎప్పుడూ తప్పు చేయను

- నిజాయితీగా ఉండాలని తాత, నాన్నను చూసి నేర్చుకున్నా
- పనికిమాలిన కేసులకు భయపడను
- కార్యకర్తల పార్టీ అంటే టీడీపీనే
- గజపతినగరం సభలో లోకేష్





గజపతినగరం: నేను ఏనాడూ తప్పు చేయలేదు.. ఎప్పుడూ చేయబోనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంత్రిగా ఉన్నప్పుడు 1500 ఫైల్స్ క్లియర్ చేశా.. ఒక్క ఫైల్‌లో తప్పు చేసినట్లు నిరూపించినా రాజకీయాలకే దూరంగా ఉంటానని సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా గజపతినగరంలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్, చంద్రబాబు అంత పేరు రాకపోయినా.. వారికి నేనెప్పుడూ చెడ్డపేరు తీసుకురాను. నిజాయితీగా ఉండాలని మా తాత, మా నాన్నను చూసి నేర్చుకున్నా. నేను జగన్‌లా పరదాలు కట్టుకొని తిరగటంలేదు, దమ్ముగా ప్రజల మధ్య 3132 కి.మీ. లు తిరిగా. పట్టుదలతో, క్రమశిక్షణతో పార్టీకోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.

## భయమంటే తెలియదు

మనపై ఇప్పటివరకు అనేక కేసులు పెట్టారు. నాపై 22 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, హత్యాయత్నం కేసులు కూడా పెట్టారు. అయినా తగ్గేదే లేదు. బాంబులకే భయపడలేదు. జగన్ పెట్టే పనికి మాలిన కేసులకు నేను భయపడను. భయం మా బయో డేటాలోనే లేదు. ఎన్టీఆర్ దేవుడు.. చంద్రబాబు రాముడు.. లోకేష్ మాత్రం వైసీపీ కార్యకర్తలకు మూర్ఖుడు. నేను ఎవర్నీ వదలిపెట్టను. ఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘించారో, ఏ వైసీపీ నేతలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టారో వారందరి పేర్లు ఎర్రబుక్‌లో ఉన్నాయి. వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎర్రబుక్ చూస్తే వైసీపీ వాళ్లకు కారిపోతోంది. నన్ను అరెస్టు చేయాలని కోర్టుకు వెళ్లారు. ఎందుకు భయపడుతున్నారు? చట్టాన్ని ఉల్లంఘించిన అధికారుల పేర్లు ఎర్ర పుస్తకంలో ఉన్నాయి. మేం వచ్చిన తర్వాత విచారించి జైలుకు పంపిస్తాం. అందుకే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలని కోర్టుకు వెళ్లారు. బహిరంగసభల్లోనే మాట్లాడుతూన్నా దమ్ముంటే వచ్చి అరెస్ట్ చేయండని లోకేష్ సవాల్ విసిరారు.

## పసుపు జెండా చూస్తేనే ఉత్సాహం

టీడీపీ బలం కార్యకర్తలు. నాయకులు పార్టీ మారి వెళ్లినా టీడీపీకి కార్యకర్తలు అండగా ఉన్నారు. దేశంలోనే కార్యకర్తల పార్టీ ఏదంటే అది టీడీపీనే. వైకాపా కార్యకర్తలకు బూమ్ బూమ్ కావాలి కానీ.. పసుపు సైన్యానికి చంద్రబాబు ఒక్క పిలుపునిస్తే చాలు ఎక్కడా లేని ఊపు వస్తుంది. ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ పెట్టారో కానీ పసుపు జెండా చూస్తే నూతన ఉత్సాహం వస్తుంది. 2014లో కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ప్రమాదంలో చనిపోతే రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందించాం. టీడీపీ బలం కార్యకర్తలు. దేశంలోనే కార్యకర్తల పార్టీ టీడీపీ. నాయకులు వెళ్ళినా కార్యకర్తలు అండగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఎన్ని కేసులు పెట్టినా మడమ తిప్పకుండా టీడీపీకి కాపలా కాశారు. మీ రుణం తీర్చుకునేందుకు కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటుచేసి ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ.2 లక్షలు ఇచ్చాం. ఇప్పటి వరకు వందకోట్లు ఖర్చు చేశాం. బాధిత కుటుంబాల పిల్లలను నా తల్లి భువనేశ్వరి చదివిస్తున్నారు. నాకు అన్నాచెల్లెళ్లు లేరు.. అక్కా తమ్ముడు లేరు.. కానీ 60లక్షల కార్యకర్తల మంది కుటుంబ సభ్యులను ఎన్టీఆర్ ఇచ్చారుమనం అందరం ఒకే కుటుంబం. అందరం కలిసి ముందుకు వెళ్లాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

## రూ. 855 కోట్లతో అభివృద్ధి

గజపతినగరం నియోజకవర్గంలో కొండపల్లి అప్పల నాయుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.855 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. 4వేల టిడ్కో ఇళ్లు కట్టాం. డిగ్రీ కాలేజ్, జూనియర్ కళాశాల, జ్యోతి బాపూలే మోడల్ స్కూల్ కోసం నిధులు కేటాయించాం. అనేక బ్రిడ్జిలు కట్టాం. భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణ కోసం రూ.13కోట్లు కేటాయిస్తే, వాటిని రద్దు చేసి మూసేశారు. పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు నిర్మించాం. సీసీ రోడ్ల కోసం రూ.300 కోట్లు, బీటీ రోడ్లకు 100 కోట్లు ఖర్చు పెట్టాం. సురక్షిత మంచినీటి కోసం రూ.80కోట్లు ఖర్చు పెట్టాం. జగన్ ఇక్కడ పాదయాత్ర చేసినప్పుడు డిగ్రీ కళాశాల పూర్తి చేస్తామన్నారు, పూర్తిచేశాదా? తోటపల్లి రిజర్వాయర్ నుంచి గజపతి నగర బ్రాంచ్ కెనాల్‌కు నీళ్లు తీసుకొస్తానని విస్మరించారు. మిగతా రిజర్వాయర్లు కూడా పూర్తిచేస్తామని, ఆధునీకరిస్తామని చెప్పి గాలికొదిలేశారని లోకేష్ దుయ్యబట్టారు.

## భూమి కనిపిస్తే కబ్జానే

ఇక్కడ ఎమ్మెల్యే గురించి ఎంత చెప్పిన తక్కువే. బొత్స అప్పల నర్సయ్య. ఆయన ఇంటిపేరు మార్చుకోవాలి.

బొత్స కాదు.. భూకబ్జాదారుడని. ఎక్కడ భూమి దొరికినా కాజేస్తాడు. కుటుంబాల మధ్య చిచ్చుపెట్టి భూములు లాగేస్తున్నారు. ఎక్స్ సర్వీస్ మెన్ భూములు లాక్కుంటున్నారు. విచ్చలవిడిగా ఇసుకను దోచేస్తున్నారు. టీడీపీ హయాంలో వెయ్యి రూపాయలకు ఇసుక లభించేది. నేడు రూ.5వేలు అయింది. మిగతా నాలుగు వేలు మీరు తింటున్నారా, బొత్స సత్యనారాయణ తింటున్నారా, జగన్ తింటున్నారా? రెండు నెలల్లో టీడీపీ-జనసేన వస్తుంది. తిన్న ప్రతిరూపాయిని కక్కించి ప్రజల కోసం ఖర్చు చేస్తాం.

గజపతినగరంలో టీడీపీ-జనసేన బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేస్తాం. బొత్స కుటుంబం తమ స్వార్థం కోసం పోలవరం లెఫ్ట్ కెనాల్ అలైన్‌మెంట్ మార్చింది. మేం వస్తే పాత అలైన్‌మెంట్ ప్రకారం కాల్వల కాల్వల నిర్మాణం చేపట్టి, గ్రావిటీపై నీళ్లిస్తాం. నాగావళి-చంపావతి-గోస్తనీ నదులు అనుసంధానంచేసి బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తాం. కొండపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేస్తాం. పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికులకే ఉద్యోగాలు ఇస్తాం. గంజాయి వల్ల అనేక నష్టాలు ఉన్నాయి. గంజాయి లేని గజపతినగరంగా మారుస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### అధికారంలోకి రాగానే పొత్తులకు సహకరించిన

# నేతలకు ప్రాధాన్యత: చంద్రబాబు

- పొత్తులు ఉండడంతో అందరికీ టికెట్లు ఇవ్వలేమన్న టీడీపీ అధినేత
- టికెట్ రాలేదని ఎవరూ నిరుత్సాహపడవద్దని సూచన
- పార్టీని నమ్ముకున్నవారికి కచ్చితంగా న్యాయం చేస్తామని భరోసా



అమరావతి: పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన నాయకులు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదని, అధికారంలోకి వచ్చిన తరువాత పొత్తులకు సహకరించిన నేతలకు ప్రాధాన్యత ఇస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ నేతలతో శుక్రవారం సాయంత్రం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తులకు సహకరించే నేతలకు అధికారంలోకి రాగానే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. పొత్తులు ఉన్నందున...టికెట్ రాలేదని ఎవరూ నిరుత్సాహపడవద్దని సూచించారు. పార్టీని నమ్ముకున్నవారికి కచ్చితంగా గుర్తింపు, ప్రాధాన్యం ఉంటాయని చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. జగన్‌తో విసిగిపోయిన వైసీపీ నేతలు టీడీపీలో చేరతాం అంటున్నారు. కానీ, మంచివారు, పార్టీకి ఉపయోగపడతారనుకునే వాళ్లనే తీసుకుంటున్నామని వెల్లడించారు. టీడీపీ నేతలు అలాంటి వారి చేరికలను ప్రోత్సహించాలని, వారితో కలిసి పని చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. రా కదలిరా సభలు ముగిశాక మరో ప్రజా చైతన్య యాత్రకు శ్రీకారం చుడుతున్నట్టు చెప్పారు. ఎన్నికలకు దాదాపు 50 రోజులే ఉన్నందున ప్రతి ఒక్కరూ సీరియస్‌గా పని చేయాలని స్పష్టంచేశారు.

బీసీ సాధికార సభలకు మంచి స్పందన వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో బీసీ సాధికార సభలు నిర్వహించాలన్నారు. జగన్ మోసం చేశారనే భావన ప్రతి ఒక్క బీసీ వ్యక్తిలో ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కోసమే ఏర్పడిన పార్టీ టీడీపీ... పార్టీలో బీసీలకు ఎప్పుడూ ప్రాధాన్యం ఉంటుంది అని పేర్కొన్నారు.







## ప్రధాన కాల్వ ఎలైన్‌మెంట్ మార్పులతో

# రైతులకు తీరని అన్యాయం

**గ్రావిటీపై నీళ్లిచ్చేలా డిజైన్ చేస్తే ప్రాజెక్టు ఖర్చుకూడా తగ్గుతుంది**

**లోకేష్‌కు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి భూబాధితుల వినతిపత్రం**

గజపతినగరం: ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రధాన కాల్వను ఇప్పుడున్న ఎలైన్‌మెంట్ తో లిఫ్టుల ద్వారా కాకుండా గ్రావిటీపై తీసుకెళ్తే ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా తగ్గడమేగాక, భూసేకరణ తగ్గి సన్న, చిన్నకారు రైతులకు న్యాయం జరుగుతుందని ఉత్తరాంధ్ర సుజల స్రవంతి భూబాధిత పోరాట సమితి ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

1. విజయనగరం జిల్లాలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రధాన కాల్వ ఇప్పుడున్న ఎలైన్ మెంట్ కిందభాగం గుండా అలాగే లిఫ్టులతో పైకి తీసుకురావడం వల్ల ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా పెరుగుతుంది. అంతేగాక అధికంగా భూములను సేకరించాల్సి రావడం వల్ల సన్న, చిన్నకారు రైతులు పంటభూములు కోల్పోవాల్సి వస్తుంది
2. ఫేజ్-2లో సబ్బవరం మండలం పాపయ్యపాలెం వద్ద గ్రావిటీ కెనాల్ ద్వారా భూదేవి రిజర్వాయర్ కు లిఫ్ట్ చేసి, అక్కడనుండి రైవాడ, వీరనారాయణ సాగర్, తాటిపూడి నుంచి ఎక్స్‌టెన్షన్ రిజర్వాయర్ వరకు గ్రావిటీ కాల్వకు లింకుచేసి, మెట్టభాగం గుండా ప్రతిపాదిత విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు సాగునీరు అందించాలి.
3. దీనివల్ల లిఫ్టులు, భూసేకరణ ఖర్చుతగ్గి ప్రభుత్వానికి ప్రాజెక్టు వ్యయం తగ్గడమేగాక అదనపు ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంది. దీనివల్ల గోస్తనీ, చంపావతి, పెదగెడ్డ, ఏదువంపుల గెడ్డ, తోటపల్లి, తారకరామ ప్రాజెక్టుల భూసేకరణ ఖర్చు తగ్గి, ఆయకట్టు పెరుగుతుంది.

పైన సూచించిన ఎలైన్‌మెంట్ మార్పు అంశాలను పరిగణనలోకి తీసుకొని నిపుణులతో కమిటీవేసి, తదనుగుణంగా ఎలైన్ మెంట్ మార్పు చేయాలని, భూముల క్రయ, విక్రయాలపై ఉన్న అభ్యంతరాలను నిలుపుదల చేయాలని ఉత్తరాంధ్ర సుజల స్రవంతి - పోలవరం ఎడమకాల్వ భూ బాధితుల పోరాట సమితి ప్రతినిధులు విన్నవించారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ... కేవలం తమ స్వార్థం కోసమే బొత్స కుటుంబం పోలవరం లెఫ్ట్ కెనాల్ ఎలైన్‌మెంట్ మార్చిందన్నారు. టీడీపీ- జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత అలైన్‌మెంట్ ప్రకారం గ్రావిటీపై నీళ్లిస్తామని యువనేత హామీ ఇచ్చారు.












## తారకరామ తీర్థ సాగర్

# నిర్వాసితులకు న్యాయం చేయండి!

### యువనేతకు ఆత్మారాముని అగ్రహారం గ్రామ ప్రజల విన్నపం

నెల్లిమర్ల: రామతీర్థసాగర్ నిర్వాసిత ప్రాంతంగా ఉన్న తమ గ్రామానికి పునరావాస ప్యాకేజి అందించి ఆదుకోవాలని నెల్లిమర్ల నియోజకవర్గం ఆత్మారాముని అగ్రహారం గ్రామస్తులు యువనేత లోకేష్ కు విన్నవించారు. రామతీర్థంలో శంఖారావం సభకు ముందు ఏ అగ్రహారం ప్రజలు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో తమ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కూడా ప్రకటించారు. గ్రామ ప్రజల అంగీకారంతో 648 మంది పీడీఎఫ్ సభ్యులకు 6,75,00 చొప్పున అప్పట్లో మంజూరు చేశారు. గ్రామం పక్కనే ఉన్న కుమిలి రెవిన్యూ పరిధిలోని కొండపక్కన 50ఎకరాల భూమిని కూడా కేటాయించారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక మా గ్రామాన్ని పక్కనబెట్టారు. వన్ టైమ్ సెటిల్ మెంట్ నిధులు గానీ, పునరావాస కార్యక్రమాలు గానీ అమలు చేయలేదు. గ్రామాన్ని ముంపు గ్రామంగా చూపించి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. గ్రామం చుట్టూ పెద్దపెద్ద గోతులు తవ్వడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. భూములు రిజర్వాయర్లో పోవడంతో కనీసం కూలీపనులు దొరక్క వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మీరు అధికారంలోకి రాగానే ప్రతి పీడీఎఫ్ సభ్యుడికి గతంలో ప్రకటించిన విధంగా పరిహారాన్ని అందించాల్సిందిగా కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... రెండునెలల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో ప్రకటించిన విధంగా ఆత్మారాముని అగ్రహారం గ్రామస్తులకు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# ప్రజల జీవితాలతో జగన్ చెలగాటం

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు**



విజయనగరం: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా అంటూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు విమర్శించారు. విజయనగరంలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ విజయనగరంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయి.. ఇక్కడ ఎమ్మెల్యే వైసీపీని చూసి కాకుండా తనను చూసి ఓటేయాలని కోరుతున్నారు.. ఆయన అంతరార్థం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఊరినిండా ఫ్లెక్సీలు వేసుకుంటున్నారు, ఏం అభివృద్ధి చేశారని మీకు ఓటు వేయాలి. ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశాం కానీ ఇటువంటి సీఎంను ఎన్నడూ చూడలేదు. ఎవరికీ రాని సైకో అనే బిరుదు ఈ సీఎంకు వచ్చింది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో గౌతు లచ్చన్నకు సర్దార్ అనేది ప్రజలు ఇచ్చిన బిరుదు. మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర బ్రాందీషాపు ఏర్పాటుచేశారు, ప్రజలు తిరగబడే సరికి షాపు ఎత్తివేశారు. ఒక్క సంవత్సరంలోనే మన రాష్ట్రంలో ఆరున్నర లక్షలమంది పిల్లలను బడికి దూరంచేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. మరోసారి ఈ సీఎంకు అవకాశం ఇస్తే దేశంలోనే అత్యధిక నిరక్షరాస్యత ఉన్న రాష్ట్రంగా ఏపీని నిలబెడతారు. సైకో ముఖ్యమంత్రి పాలనలో పోలవరం ఆశలన్నీ అడియాసలు చేశారు. 11 కేంద్రవిద్యా సంస్థలను రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వంలో భూసేకరణ చేశాం,వాటిలో ఏ ఒక్కటీ ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లలేదు. స్థానిక సంస్థల నుంచి రాష్ట్రస్థాయి వరకు వైసీపీ ప్రభుత్వంలో అన్ని స్థాయిల్లోనూ దోపిడీలు, లూటీలే కన్పిస్తున్నాయి. మెడలువంచి ప్రత్యేకహోదా తెస్తానన్న ముఖ్యమంత్రి ఎవరి దగ్గరకు వెళ్లి మెడ వంచుతున్నాడో ప్రజలు తెలుసుకోవాలి. ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లి సంతకం పెట్టే వ్యక్తి సీఎం కావడం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం. యువకుడైన లోకేష్ పాదయాత్ర ద్వారా ప్రజాసమస్యలు తెలుసుకోవడానికి ప్రయత్నించారు. సమస్యలన్నింటినీ ఆకళింపు చేసుకుని ఏపీని నెం.1గా నిలిపేందుకు కృషిచేస్తారని ఆశిస్తున్నా. విజయనగరంలో ఇబ్బంది పెట్టకుండా సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం ఆనందంగా ఉంది. సైకో ప్రభుత్వాన్ని పారదోలి మళ్లీ ఏపీకి గత వైభవం తెచ్చేందుకు టీడీపీ-జనసేన కార్యకర్తలు కృషిచేయాలని అశోక్ గజపతిరాజు పిలుపు ఇచ్చారు.

# చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలి

**- విజయనగరం టీడీపీ ఇన్‌చార్జి అదితి గజపతిరాజు**

విజయనగరం: గతంలో టీడీపీ ప్రభుత్వం ఏం చేసింది, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఏం చేసింది అనే విషయం బేరీజు వేసుకొని రాబోయే ఎన్నికల్లో ఓటర్లు మంచి నిర్ణయం తీసుకోవాలని విజయనగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి అదితి గజపతిరాజు అన్నారు. విజయనగరంలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణయుగంలోకి తీసుకెళ్లాలంటే చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. 2017లో నదుల అనుసంధానంలో భాగంగా చంపావతి, నడిగడ్డ అనుసంధానం ద్వారా నీటి కష్టాలు తీర్చడానికి ప్రయత్నించాం. టీడీపీ హయాంలో 12రోడ్లు ప్రతిపాదించి, 4 రోడ్లు పూర్తి చేశాం, రైల్వేఅండర్ బ్రిడ్జి, టీసీ కాలనీలో రోడ్లు, భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూసేకరణ పూర్తిచేశాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఏ కార్యక్రమాన్నీ ముందుకు తీసుకెళ్లలేదు. ఏ పనికూడా అంగుళం ముందుకు కదలలేదు. స్పోర్ట్స్ స్కూలు తీసుకువచ్చేందుకు మన ప్రభుత్వం ప్రయత్నిస్తే వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది. మహారాజా ఆసుపత్రిని 300 పడకలుగా అభివృద్ధి చేశాం, గోషా హాస్పటల్ కూడా ఎంతో అభివృద్ధి చేశాం. టీడీపీ మహిళల పార్టీ, మహిళా సాధికారికతకు శ్రీకారం చుట్టిన పార్టీ టీడీపీ. అన్న ఎన్టీఆర్ దశాబ్దాల కిందటే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు, చంద్రబాబునాయుడు డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషిచేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పన్నులు, ధరలు విపరీతంగా పెరిగాయి. టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరులకు పథకాలు కట్ చేస్తూ వైసీపీ ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోంది. విజయనగరంలో ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి రెవిన్యూ యంత్రాంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపనికీ ఆయన వద్దకు రప్పించుకుంటున్నారు. మున్సిపాలిటీలో ఏ చిన్న పనికావాలన్నా ఎమ్మెల్యే వద్దకు వెళ్లాలని అంటున్నారు. ఈ ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా అందుబాటులోకి రావడంతో యువత నిర్వీర్యమై పోతున్నారు. స్కూలు పిల్లలకు కూడా ఈ మత్తుపదార్థాలు అందడం ఆందోళనకరమైన విషయం.

విజయనగరంలో ఎమ్మెల్యే నేతృత్వంలో సెటిల్మెంట్లు, భూఆక్రమణలు పెరిగిపోయాయి. దాసినపేట వాటర్ ట్యాంక్ ను గత టీడీపీ ప్రభుత్వం తెస్తే దానిని ప్రారంభించడానికి నలుగురు వైసీపీ మంత్రులు వచ్చారు. టీడీపీ-జనసేన కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో ఘన విజయానికి కృషిచేయాలని అదితి పిలుపు ఇచ్చారు.



# జగన్‌పాలనలో అంతటా అవినీతే

- మూడు రాజధానుల పేరుతో డ్రామాలు
- విజయనగరం పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున



గజపతినగరం, నెల్లిమర్ల: గత ఎన్నికల్లో జగన్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదు.. వైకాపా ప్రభుత్వాన్ని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని విజయనగరం పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. గజపతినగరం నియోజకవర్గంలోని గంట్యాడ, నెల్లిమర్ల నియోజకవర్గం రామతీర్థంల్లో శుక్రవారం జరిగిన శంఖారావం సభల్లో నాగార్జున మాట్లాడుతూ జగన్‌పాలనలో మద్యం రేట్లు పెంచి పేద జనం జేబులు గుల్ల చేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి, బొత్స, వైవీ సుబ్బారెడ్డిలను సామంత రాజులుగా పెట్టి దోచుకుంటున్నారు. మనకు అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాలు రావాలంటే టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం రావాలి. ఇరుపార్టీల శ్రేణులు శక్తివంచనలేకుండా కృషిచేయాలి.సూపర్-6 హామీలు ప్రజలకు తెలియజేయాలి. నియోజకవర్గానికి ఏం చేశారో బొత్స సత్యనారాయణ శ్వేతపత్రం విడుదల చేయాలి. ఎన్నో పదవులు అనుభవించిన బొత్స సత్యనారాయణ జిల్లాకు మాత్రం ఏమీ చేయలేదు. మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. మద్యం సిండికేట్లతో వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదు. పేదలకు ఒక్క ఇల్లు కట్టలేదు. పైపెచ్చు చరిత్రలో ఎవరూ చేయనంత అవినీతిచేశారు. ఇప్పుడు పిల్లలకు ఇచ్చే పుస్తకాల్లో కూడా అవినీతికి పాల్పడుతున్నారు. విద్యా కానుక కిట్లలో కూడా అవినీతే. వాటిలో కూడా పర్సంటేజీలు తీసుకుంటున్నారు. ఈ ప్రభుత్వంలో జిల్లాకుచేసిన మంచి పని ఒక్కటికూడా లేదు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎస్సీకి వస్తే దానిని కూడా మార్పించారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కార్యకర్తలు సమష్టిగా పోరాడి అవినీతిపాలనను అంతమొందించాలని నాగార్జున పిలుపు ఇచ్చారు.

**మూర్ఖుడి పాలనలో నలుగుతున్న రాష్ట్రం**

దాదాపు గత ఐదేళ్లుగా ఒక మూర్ఖుడు రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని నాగార్జున విమర్శించారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక జలగ మాదిరిగా పట్టిపీడిస్తున్నాడని ధ్వజమెత్తారు. జగన్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు తగ్గిపోయాయి.సంక్షేమం పేరుతో దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు.చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి జరిగింది. మూడు రాజధానుల పేరుతో నాటకమాడిన జగన్ ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా వదిలేశాడు. విధ్వంసక పాలనను ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. తెలుగుజాతి శ్రేయస్సు కోసమే చంద్రబాబు అడుగులు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో ముందుకుసాగాలి. తోటపల్లికి అయిదేళ్లలో బొత్స చేసిందేమిటి? కనీసం ఒక్క సమీక్షా సమావేశం కూడా పెట్టలేదు. జనం రోడ్లపైకి రావాలంటే భయపడే పరిస్థితుల్లో నారా లోకేష్ యువగళం పేరుతో ప్రజాగళాన్ని విన్పించేందుకు ఉదయించే సూర్యుడిలా ముందుకువచ్చారు. పాదయాత్ర ప్రారంభమయ్యాక అడ్డుకునేందుకు జగన్‌రెడ్డి ఎన్నో అడ్డంకులు సృష్టించారు, ఆంక్షలు పెట్టినా లోకేష్ ఎక్కడాతగ్గలేదు. అధికారపార్టీ అరాచకలాపై దండయాత్రలా పాదయాత్ర చేశారు. రాజధాని ఫైల్స్ సినిమాకు కూడా జగన్ భయపడిపోతున్నారు. ఆ సినిమా ప్రజలు చూడకూడదని కోర్టులో పిటిషన్ వేయించారు. సోషల్ మీడియాలో వైసీపీ సైకోల విద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలపై టీడీపీ-జనసేన కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని నాగార్జున సూచించారు.

# జగన్ పాలనలో అప్పుల ఊబిలో రాష్ట్రం

**- గజపతినగరం టీడీపీ ఇన్‌చార్జి అప్పలనాయుడు**

గజపతినగరం: రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సైకో జగన్ ఉంటే,గజపతినగరం నియోజకవర్గంలో బొత్స అప్పల నరసయ్య అనే సైకో ఎమ్మెల్యే తయారయ్యాడని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం గంట్యాడలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టాడని విమర్శించారు. అప్పల నరసయ్య ఇక్కడ ఎమ్మెల్యేగా ఉంటూ 500ఎకరాలు పేదల నుంచి అన్యాయంగా లాక్కున్నారు. బొత్స కుటుంబం ఈ నియోజకవర్గంలో అభివృద్ధిని పడుకోబెట్టింది. లోకేష్ పంచా యితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు ఉమ్మడి విజయనగరం జిల్లాలో గజపతినగరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో 2వస్థానంలో నిలబెట్టారు, నియోజకవర్గమంతా ఆయనకు రుణపడి ఉంటాం. ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గజపతినగరం నియోజకవర్గానికి ఒకటిన్నర కి.మీ.ల దూరంలో మూడు బ్రిడ్జిలు ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడిది. చంద్రబాబు ఆశీర్వాదంతో ఏడాదిలోపే వాటిని పూర్తిచేయగలిగాం. కొండపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 15వేల ఎకరాలకు నీళ్లివ్వవచ్చని చెబితే, చంద్రబాబు వెంటనే మంజూరు చేశారని అప్పలనాయుడు చెప్పారు.

# దోపిడీ పాలకులకు బుద్ధిచెప్పాలి

**విజయనగరం జనసేన సమన్వయకర్త పాలవలస యశస్విని**



విజయనగరం:అయిదేళ్లుగా ఉత్తరాంధ్రలో రాక్షసులచర్యలు పెచ్చరిల్లిపోయాయని విజయ నగరం జనసేన సమన్వయ కర్త పాలవలస యశస్విని విమర్శించారు. విజయనగరంలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో యశస్విని మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా అని జగన్ రెండునెలల క్రితం ఆట మొదలు పెట్టారు, ఆయన ఆట ముగించేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వపెద్దలు పంచభూతాలను మింగేస్తూ అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్నారు.రాష్ట్రంలో టీడీపీ-జనసేన జెండా ఎగురవేసేందుకు ఇరుపార్టీల కేడర్ కలిసిమెలసి పనిచేద్దాం. చంద్రబాబు-పవన్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర సస్యశ్యామలం అవుతుంది. విజయనగరం నియోజకవర్గం అంతా ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి మయమైపోయింది. రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని యశస్విని అన్నారు.

# రైతులను ముంచేసిన వైసీపీ

**- గజపతినగరం జనసేన సమన్వయకర్త సురేష్**

గజపతినగరం: యువగళం పాదయాత్ర ద్వారా యువత, రైతులు, మహిళల ఇబ్బందులను ప్రజానేత లోకేష్ తెలుసుకున్నారని గజపతినగరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నర్రాపు సురేష్ అన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం గంట్యాడలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో సురేష్ మాట్లాడుతూ బొత్స కుటుంబం భయపెట్టినా లెక్కచేయకుండా ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజాక్షేత్రంలో పోరాడుతున్నామన్నారు. బొత్స కుటుంబం అధీనంలో గజపతినగరం, నెల్లిమర్ల, చీపురపల్లి, బొబ్బిలి, సాలూరు నియోజకవర్గాలు ఉన్నాయి. విజయనగరం జిల్లాలో ఎక్కడికెళ్లినా బొత్స కుటుంబమే. ఇసుకదోపిడీ, మైనింగ్, కాంట్రాక్టులు... అన్నీ వారివే. వేలకోట్లు సంపాదించినా వారి దాహం తీరలేదు, గజపతినగరంలో వందలకోట్ల విలువచేసే భూములు దోచుకున్నారు. ఇసుక, మట్టికి ప్రాంతానికొక కాంట్రాక్టర్‌ను పెట్టి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఎస్.కోట, గజపతి నగరం నియోజకవర్గాల రైతులకు ప్రయోజనకరమైన సుగర్ ఫ్యాక్టరీని కుట్రపూరితంగా మూసివేయించారు.కేవలం 5కోట్ల రూపాయలు మంజూరు చేస్తే, ఫ్యాక్టరీని ప్రారంభించి రైతులను ఆదుకోవడానికి ఆస్కారముంది.తాటిపూడి-ఆంధ్ర వాటర్‌స్కీమ్ పూడికతీయక పోవడంతో ఆపరిధిలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే ఒక్క పనీ చేయలేదు.నియోజకవర్గంలో అతితక్కువ ఖర్చుతో అందుబాటులోకి వచ్చే వాటర్ ప్రాజెక్టులు ఉన్నాయి. జనసేన-టీడీపీ ప్రభుత్వం వచ్చాక వాటిని పూర్తిచేయాలి. గజపతినగరం నియోజకవర్గానికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.కొంతమంది నాయకులు స్వార్థబుద్ధితో మా నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడ్డుకట్టవేయాలి.రాష్ట్రంలో జగన్, జిల్లాలో బొత్స కుటుంబాలను ఎదుర్కోవాలంటే టీడీపీ-జనసేన కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు సాగాలి. దోపిడీదారులు ఖర్చుపెట్టినంత డబ్బు మనం ఖర్చుచేయలేం, ప్రజలంతా చైతన్యవంతులై టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని సురేష్ పిలుపు ఇచ్చారు.

చైతన్యరథం

# వాలంటీర్ల భవితను అంధకారం చేయడానికి జగన్‌రెడ్డి కుట్ర

## వారు వైసీపీ నాయకులేనన్న బహిరంగ ప్రకటనతో వెల్లడైన ముఖ్యమంత్రి నైజం

- **జగన్‌రెడ్డి ద్రోహాన్ని వాలంటీర్లు ఇప్పటికైనా గమనించాలి**
- **పార్టీ నాయకులైతే, వారిపై చేసిన రూ.10వేల కోట్లను తిరిగి చెల్లించాలి**
- **వైసీపీ గుర్తింపును ఎన్నికల సంఘం రద్దు చేయాలి**
- **ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తిన టీడీపీ నేత బొండా**

అమరావతి: ప్రభుత్వానికి, సంక్షేమ పథకాల అమలు కోసం వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశామని ఇప్పటివరకు నమ్మబలికిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎట్టకేలకు ఎన్నికలకు ముందు తన అంతరంగాన్ని వెల్లడించి 2.50 లక్షలకు పైగా ఉన్న వాలంటీర్లపై బహిరంగంగా రాజకీయ ముద్రవేసి వారి భవిష్యత్‌కు తీవ్ర విఘాతం కలిగించేలా వ్యవహరించారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం నాడు పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ విషయంపై ఆయన పత్రికా సమావేశంలో వివరంగా మాట్లాడారు.

గురువారం నాడు పల్నాడుజిల్లా ఫిరంగిపురంలో 'వాలంటీర్లకు వందనం' సభలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వాలంటీర్ల గురించి బహిరంగంగా మాట్లాడిన అంశాల ఆధారంగా జగన్‌పై బొండా ధ్వజమెత్తారు. వాలంటీర్లు వైసీపీ భావి నాయకులని ప్రకటించి, వారంతా నా సైన్యమని చెప్పి ఎంతో ఆశతో తక్కువ జీతాలతో వాలంటీర్లుగా పనిచేస్తున్న వారందరిపై రాజకీయ ముసుగు వేసి వారి భవిష్యత్‌ను ప్రశ్నార్థకంచేస్తూ ముఖ్యమంత్రి కుట్రపూరితంగా వ్యవహరించారు. నా సొంత మనుషులు, నా పార్టీ నాయకులు అని చెప్పిన వారిని జగన్‌రెడ్డి ఓటమి తర్వాత ఏర్పడనున్న రాష్ట్ర ప్రభుత్వం నియమించకూడదు అన్న దురుద్దేశంతో ముఖ్యమంత్రి వ్యవహరించారని, ఆయన నైజాన్ని వాలంటీర్లు ఇకనైనా గుర్తించి తిరుగు బాట చేయాలని బొండా పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కావాలనే అలా మాట్లాడారని, ఆయన వ్యాఖ్యలతో ఏ ఇతర ప్రభుత్వం వచ్చినా తమను కొనసాగించదు కనుక.. తప్పనిసరై జగన్ విజయం కోసం వాలంటీర్లు రెట్టించి కృషి చేస్తారని ఆయన ఆలోచనను బొండా వివరించారు. అయితే.. రాష్ట్రంలో తీవ్ర ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి ఓటమి తథ్యమని వాలంటీర్లు గుర్తించి రానున్న రెండు నెలలు సరిగా వ్యవహరించాలని బొండా సూచించారు. జగన్‌రెడ్డి వ్యాఖ్యలపై సాక్షి ప్రచురించిన వార్తలను ఆయన మీడియా సమావేశంలో ప్రదర్శించారు.

### పార్టీ మనుషులపై భారీ ప్రజాధనం వెచ్చించమని ఏ చట్టం చెప్పింది?

వాలంటీర్లు వైసీపీ భావి లీడర్లు అయితే, వారే జగన్ రెడ్డి సైన్యం అయితే, గత 5 ఏళ్లలో 2,55,464 మంది వాలంటీర్లకు రూ.5వేలచొప్పున నెలకు రూ.127 కోట్ల లెక్కన రూ.9,663 కోట్ల ప్రజల సొమ్ముని ఎలా దోచి పెట్టారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. వాలంటీర్లకు 5ఏళ్లలో చెల్లించిన సొమ్ము రూ.7,663కోట్లు అయితే, వారికి ట్రైనింగ్ ఇవ్వడానికి రూ.1000కోట్లు, ప్రతినెలా సొంతపత్రిక సాక్షి కొనడానికి, దానిలో ప్రకటనలకోసం మరో రూ.1000కోట్లు మొత్తంగా రూ.9,663 కోట్లు ఎందుకు దుర్వినియోగం చేశాడో జగన్‌రెడ్డి చెప్పాలి?



వాలంటీర్లకు ప్రజలసొమ్ము దోచి పెట్టడంపై, వారిని తన పార్టీ నాయకులని చెప్పి, వారి ద్వారా జగన్‌రెడ్డి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి చేస్తున్న ప్రయత్నాలపై తాము ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. 5 ఏళ్లుగా వాలంటీర్ల కోసం ఖర్చుపెట్టిన ప్రతి సొమ్ముని జగన్ రెడ్డి లేదా వైసీపీ నుంచి రాబట్టాలని ఎన్నికల కమిషన్‌ను కోరతాం. వైసీపీ భావిలీడర్లకు ప్రభుత్వం నుంచి జీతాలు ఎలా ఇచ్చారో, ప్రజల సొమ్ముని ఏ చట్టం ప్రకారం.. ఏ రాజ్యాంగం ప్రకారం ఇచ్చాడో జగన్ రెడ్డి సమాధానం చెప్పాల్సిందే. వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లకు చెల్లించిన రూ.9,663 కోట్లను జగన్‌రెడ్డి నుంచే రాబట్టాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నాం. వాలంటీర్ వ్యవస్థను ప్రజల కోసం తీసుకొచ్చినట్టు ఇన్నాళ్లు అబద్ధాలు చెప్పి, నేడు వాలంటీర్లు మొత్తం వైసీపీవారే అంటున్న అధికారపార్టీ గుర్తింపును రద్దు చేసి, ఎన్నికల్లో పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి బొండా విజ్ఞప్తి చేశారు.

### వాలంటీర్లకు లోకేశ్ ఇచ్చిన భరోసాను నిర్వీర్యం చేసే కుట్ర...

టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేశ్.. టీడీపీ-జనసేన ప్రభుత్వం రాగానే వాలంటీర్లను రెగ్యులరైజ్ చేసి, వారికి మెరుగైన పని వాతావరణం కల్పిస్తామని ఇప్పటికే హామీ ఇచ్చారు. ఆయన చెప్పింది జరగకూడదన్న దురుద్దేశంతో నేడు జగన్‌రెడ్డి వాలంటీర్లను పూర్తిగా రోడ్డున పడేసేలా వారే తన సైన్యం.. వారే తనను, తన పార్టీని ఎన్నికల్లో గెలిపించాలని చెప్పడం ద్వారా వారి భవిష్యత్‌ను నాశనం చేశాడు. జగన్‌రెడ్డి చెప్పింది విన్నాక భవిష్యత్‌లో ఏ పార్టీ అయినా, వైసీపీ కాకుండా ఇతర పార్టీల నాయకులు ఎవరైనా వాలంటీర్లకు ఉద్యోగాలు ఇస్తారా? ఇప్పటికైనా వాలంటీర్లు వాస్తవాలు గ్రహించి జగన్‌రెడ్డిని, వైసీపీ నేతల్ని తిరస్కరించి వారు చెప్పేవి మేం చేయమని, మేం ప్రజలకు మాత్రమే సేవకులమని తిరగబడాలని బొండా పిలుపు ఇచ్చారు.

### వాలంటీర్లకు జరిగే నష్టానికి జగన్‌రెడ్డి బాధ్యత వహిస్తారా?

వాలంటీర్లను ఉద్దేశించి జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తే, వారికి జరిగే నష్టానికి ముఖ్యమంత్రి బాధ్యత తీసుకుంటారా? తాను వాలంటీర్లను ఉద్దేశించన్న మాటలకు కట్టుబడివారికి, వారి కుటుంబాలకు అండగా ఉంటానని చెప్పగలరా? జగన్మోహన్‌రెడ్డి తనముసుగు తొలగించి అసలు స్వరూపం బయటపెట్టుకున్నారని బొండా ఉమా తెలిపారు.

# సంక్షేమ సారథి చంద్రబాబే

**టీడీపీ నాయకుడు కూన రవికుమార్ ఉద్ఘాటన**

- **'బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ'తో ప్రజలకు భరోసా**
- **చంద్రబాబుపై నమ్మకం ఉంచిన 95 లక్షల కుటుంబాలు**
- **చొక్కాలు మడత పెట్టాలన్న జగన్ వ్యాఖ్యలు రానున్న ఎన్నికల్లో హింసకు సూచనే**
- **జగన్ వ్యాఖ్యల్ని ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోవాలి**

అమరావతి: దేశంలో గతంలో ఏ పార్టీ, ప్రభుత్వం ప్రకటించని విధంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 'బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ' పేరుతో రాష్ట్ర ప్రజలకు గొప్ప భరోసా కల్పించారని, దానిలో భాగంగా త్వరలో ఏర్పడబోయే టీడీపీ-జనసేన ప్రభుత్వం అందించే పథకాలు పొందడానికి రిజిస్ట్రేషన్ పొందిన 95 లక్షల కుటుంబాలకు టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యుడు కూన రవికుమార్ పాత్రికేయుల సాక్షిగా కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల వాలంటీర్ల సభలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మాట్లాడుతూ చొక్కాలు మడత పెట్టాలని వైసీపీ కార్యకర్తలకు పిలుపు ఇవ్వటం రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ పాల్పడబోయే హింసకు సూచనగానే భావించాల్సి ఉంటుందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ చంద్రబాబులా ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. గతంలో ఆయన పేదలకు అమలుచేసిన సంక్షేమ పథకాలు, భవిష్యత్‌లో అందిస్తానని చెబుతున్న సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు.

### ప్రజలకు న్యాయం చేయడానికే..

ప్రతిపక్ష నేతగా, పాదయాత్ర సమయంలో జగన్ రెడ్డి అనేక హామీలిచ్చాడు. ఒక్క పాదయాత్రలోనే 627



హామీలిచ్చాడు. తీరా ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన హామీల్లో 15శాతం మాత్రమే అమలుచేసి, 85శాతం హామీలకు మంగళం పాడాడు. మోసకారి, నేరపూరిత స్వభావం ఉన్న జగన్‌రెడ్డి లాంటి వ్యక్తి ఉత్తుత్తి హామీలతో ఎలా వంచించాడో ఇప్పటికే ప్రజలకు అర్థమైంది. ఈనాడు తెలుగుదేశం నాయకులు, కార్య కర్తలు 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లినప్పుడు జగన్‌రెడ్డి తమను వంచించాడని స్వయంగా ప్రజలే చెప్పారు. జగన్ ప్రభుత్వం సంక్షేమం ముసుగులో ఈతకాయ చేతిలో పెట్టి, తమ నుంచి గుమ్మడి కాయ కొట్టేసిందని చెప్పుకొని బావురుమన్నారు. ఈ ప్రభుత్వం ఎలా దోచుకుంటుందో కూడా ప్రజలే స్వచ్ఛందంగా తెలియచేస్తున్నారు. ప్రజలు టీడీపీ శ్రేణులతో చెప్పింది విన్నాక, వారి బాధలు చూశాకే వారికోసం చంద్రబాబు కొత్త పథకాలు ప్రకటించారని కూన చెప్పారు.

### జగన్‌ను తరిమి కొట్టడానికి సిద్ధం

95 లక్షల కుటుంబాలు జగన్‌రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయి టీడీపీ పథకాలను ఆదరిస్తున్నాయి. ఆ కుటుంబాలన్నీ త్వరలో జరగబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమిని గెలిపించి, జగన్‌రెడ్డిని రాష్ట్రం తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. జగన్‌రెడ్డిని, అతని ప్రభుత్వాన్ని ఎప్పుడు సాగనంపుదామా అని ఎదురు చూస్తున్నాయని కూన స్పష్టం చేశారు.

### సూపర్ -6 తోనే సాధ్యం

ప్రజల నుంచి దండుకుంటున్న సొమ్ముని, అప్పులు తెచ్చిన సొమ్ము రూ.12లక్షల కోట్లను జగన్‌రెడ్డి హారతి కర్పూరంలా ఖర్చుచేస్తూ రాజభవనాల్లాంటి ప్యాలెస్‌లలో రాజభోగాలు అనుభవిస్తున్నాడు. సాక్షి మీడియాకు తప్పుడు ప్రకటనలు ఇస్తూ వేలకోట్ల ప్రజల సొమ్ముని దోచిపెడుతున్నాడు. జగన్ రెడ్డి 4 ఏళ్ల10 నెలల పాలన చూశాక పాలిచ్చే ఆవుని కాదని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నామని ప్రజలకు కూడా అర్థమైంది. బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాల్ని ప్రజలకు చేరువ చేయడంలో విజయవంతమైన టీడీపీశ్రేణులు... ఇకపై జనసేన శ్రేణులతో కలిసి ఇరుపార్టీల కూటమి విజయం కోసం కృషిచేయాలి. సూపర్-6 పథకాల గురించి కూడా టీడీపీ-జనసేన కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలి. సూపర్ -6 పేరుతో చంద్రబాబు ప్రకటించిన పథకాలు అన్నివర్గాల సంతోషానికి, రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో ఉపకరిస్తాయి. ప్రజలు నిజమైన సుఖసంతోషాలు పొందాలంటే చంద్రబాబు ప్రకటించిన సూపర్ -6 పథకాలతోనే సాధ్యమనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని కూన అన్నారు.

### ఎన్నికల్లో జరగబోయే హింసకు సూచన

లోకేశ్ శంఖరావం సభలు జగన్‌రెడ్డి గుండెల్లోరైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఆ భయంతోనే జగన్‌రెడ్డి వాలంటీర్ల సభలో పిచ్చిపిచ్చిగా మాట్లాడాడు. జగన్, అతని పార్టీ నేతలు,కార్యకర్తలు చొక్కాలు మడతపెడితే, టీడీపీ-జనసేన శ్రేణులు కుర్చీలు మడతపెట్టి తిరగేస్తారు. జగన్ మాకు వార్నింగ్ ఇస్తే, మేం ఇచ్చేది కూడా వార్నింగే. నెలకు రూ.5వేల జీతానికి పనిచేస్తున్న వాలంటీర్ల ఎదుట చొక్కాలు మడతపెడతామని చెప్పడం ద్వారా జగన్ రెడ్డి ఎవరిని భయపెట్టాలని చూస్తున్నాడు? ముఖ్యమంత్రే హింసను ప్రోత్సహించేలా మాట్లాడితే ఎలా? ముఖ్యమంత్రి వ్యాఖ్యల్ని ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోవాలి. జగన్‌రెడ్డి వాలంటీర్ల సభలో మాట్లాడింది విన్నాక... వచ్చేఎన్నికల్ని హింసాత్మకంగా నిర్వహించాలనే ఆలోచనలో ఆయన ఉన్నట్టు అనిపించింది. కాబట్టి ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి. ఎన్నికల కోడ్ వస్తే ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలన్నీ కొన్ని నియమాల ప్రకారం నడుచుకోవాలి. కానీ జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని ఉపేక్షిస్తే, భవిష్యత్‌లో జరిగే పరిణామాలకు ఎన్నికల సంఘమే బాధ్యత వహించాల్సి వస్తుందని కూన స్పష్టం చేశారు.

### ప్రజల్ని దారుణంగా దోచేశాడు

జగన్ ప్రభుత్వంలో ప్రజల ఆదాయం తగ్గింది.. ఖర్చులు పెరిగిపోయాయి. అన్ని ధరలు విపరీతంగా పెరిగాయి. వాటికి తోడు జగన్‌రెడ్డి వేస్తున్న పిచ్చిపిచ్చి పన్నులతో ప్రజలు సర్వం కోల్పోతున్నారు. అమ్మఒడి పేరుతో తల్లుల్ని వంచించిన జగన్‌రెడ్డి, రూ.15వేలు ఇస్తానని చెప్పి, రూ.13వేలు మాత్రమే చెల్లిస్తున్నాడు. కేంద్రప్రభుత్వం ఇచ్చేసొమ్ముతో సంబంధం లేకుండా ప్రతి రైతుకి ఏటా రూ.12,500లు ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి చివరకు రైతుల సంఖ్యలో కోతపెట్టి, ఇస్తానన్న సొమ్ముని కూడా రూ.6,500లకే పరిమితం చేశాడు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ముకూడా ఇవ్వకుండా తలాతోకా లేని నిబంధనలతో ఉన్నత విద్యను అభ్యసించే యువతను వంచించాడు. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి మహిళల్ని వంచించాడు. నాడు-నేడు పేరు చెప్పి దోచుకొని, చివరకు 4లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు పోయేలా చేశాడు. ఇలా ఇచ్చిన హామీలు ఏవీ అమలుచేయకుండా, అమలుచేసిన వాటికి కూడా కోతలు పెట్టాడు. చంద్రబాబునాయుడు 2014-19 మధ్యన పుట్టిన బిడ్డ నుంచి కాటికిపోయే ముదుసలి వరకు అనేక సంక్షేమపథకాలు అందిస్తే, వాటన్నింటినీ జగన్‌రెడ్డి రద్దుచేశాడు. చివరకు ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు, పెట్రోల్..డీజిల్ ధరలు పెంచి ప్రజల్ని దారుణంగా దోచుకుంటున్నాడు. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా ప్రజల్ని రోగాల పాలు చేస్తున్నాడని కూన ధ్వజమెత్తారు.

# అధికార దుర్వినియోగం, దొంగఓట్లు

- కొండెపిలో మంత్రి సురేశ్ అడ్డగోలు వ్యవహారాలు
- ఎన్ని చేసినా ఆయన గెలుపు కలే
- టీడీపీ శ్రేణులపై తప్పుడు కేసులు
- ఇష్టానుసారం అధికారుల బదిలీలు
- కలెక్టర్ని ప్రశ్నిస్తే సమాధానం లేదు
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు
- కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికీ తీసుకెళతాం
- సురేశ్ అరాచకాలను అడ్డుకుంటాం
- ధ్వజమెత్తిన టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి:జగన్‌రెడ్డి రాజకీయ బదిలీల్లో భాగంగా యర్రగొండపాలెం నుంచి కొండెపి నియోజకవర్గానికి వచ్చిన మంత్రి ఆదిమూలపు సురేశ్ నిబంధనలకు విరుద్ధంగా అధికారుల్ని ఒత్తిడి చేస్తూ టీడీపీ శ్రేణులపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని టీడీపీ శాసనసభ్యుడు డోలా బాల వీరాంజనేయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మంత్రి ఆదిమూలపు సురేశ్ చర్యల్ని తీవ్రంగా తప్పుపట్టారు.

గతంలో తనకు ఓట్లేసి గెలిపించిన యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు తాగునీరు లేక అల్లాడుతుంటే, మంత్రేమో కొండెపిలో వివిధశాఖల అధికారులు, పోలీసులతో సమావేశాలు జరుపుతూ టీడీపీని అడ్డుకోవడానికి కుట్రలు పన్ను తున్నాడని వీరాంజనేయస్వామి ఆరోపించారు.

**అడ్డగోలుగా బదిలీలు**

ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా మంత్రి ఆదిమూలపు సురేశ్ అధికారుల్ని బదిలీ చేయిస్తున్నాడు. పక్క జిల్లాల నుంచి ప్రకాశం జిల్లాకు వచ్చిన తహసీల్దార్లు, ఎంపీడీవోల్లో నెల్లూరు జిల్లా నుంచి వచ్చిన శంఖల రమణయ్య అనే తహసీల్దార్‌ను ఈనెల 6వ సింగరాయకొండకు పంపారు. ఆయన నచ్చలే దేమో వెంటనే 7వ తేదీన జే.ప్రసాదరావు అనే తహసీల్దార్ని అర్థవీడు నుంచి సింగరాయకొండకు బదిలీ చేశారు. భవానీ శంకర్ అనే తహసీల్దార్ని అర్థవీడుకి పంపారు. ఈ బదిలీలకు ముందు శిరీషా అనే డిప్యూటీ కలెక్టర్ని డిసెంబర్ 27వ తేదీన విధుల్లో చేరకుండా అడ్డుకున్నారు. ఈ నెల 6వ తేదీన శిరీష స్థానంలో బీఎల్ రాజకుమారిని నియమించారు.

ఈ బదిలీలపై మేము కలె క్టర్ని ప్రశ్నిస్తే ఆయన నుంచి సమాధానం లేదు. శిరీష నియామకాన్ని అడ్డుకోవడానికి మహిళ కాబట్టి తాము అనుకున్న విధంగా పనులు చేయలేదని సాకులు చెప్పిన సురేశ్, అదే స్థానంలో తన సామాజిక వర్గానికి చెందిన రాజకుమారిని నియమించడంపై ఆయనే సమా ధానం చెప్పాలని డోలా డిమాండ్ చేశారు.



**పథకం ప్రకారమే..**

ఎన్నికలకు ముందు మంత్రి ఒక పథకం ప్రకారం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడు. తనకు అనుకూలంగా పనిచేసే అధికారుల్ని ఏరికోరి ఎన్నికల విధులు నిర్వర్తించే స్థానాల్లో నియమిస్తున్నాడు. డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లనే కాదు, ఎంపీడీవోలు, మున్సిపల్, పంచాయతీరాజ్‌శాఖ అధికారుల్ని కూడా ఇష్టానుసారం మార్చేశారు. ఈబదిలీలతో ఆగకుండా వాలంటీర్లతో ఎక్కడికక్కడ గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆదిమూలపు సురేశ్ అడ్డగోలుగా చేస్తున్న అధికారుల బదిలీలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఎంకే మీనాకు ఫిర్యాదుచేశాను. ఆయనకు అందించిన ఫిర్యాదునే కేంద్ర ఎన్నికలకమిషన్ దృష్టికి తీసుకెళ్తానని డోలా తెలిపారు.

**అధికార దుర్వినియోగం, దొంగఓట్లను నమ్ముకొని..**

అధికారుల బదిలీలతో పాటు మంత్రి సురేశ్ దొంగ ఓటర్లను కొండెపి నియోజకవర్గంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. ఇష్టానుసారం ఫామ్-6, ఫామ్-7లను నమోదు చేయిస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కేవలం 15 రోజుల్లోనే మొత్తం ఫామ్-6, ఫామ్-7లను తనిఖీ చేశామని చెబుతూ, యర్రగొండపాలెం నుంచి కొండెపికి భారీసంఖ్యలో దొంగఓటర్లను తరలిస్తున్నారు.

అధికారులతో పెద్దఎత్తున ఆధార్ కార్డుల్లో చిరునామాలు మార్చేస్తున్నారు. ఇవన్నీ అడ్డుకోవడానికి మేము చేయాల్సిందంతా చేస్తున్నాం. మా ప్రయత్నాలకుతోడు ఎన్నికలసంఘం కూడా తగిన సహాయ, సహకారాలు అందించాలి. ఎక్కడైనా గెలుస్తానని ఆదిమూలపు సురేశ్ చెబితే ఎలా గెలుస్తాడు అనుకున్నాం. ఈవిధంగా అధికారుల్ని అడ్డుపెట్టుకొని, దొంగ ఓట్లను నమ్ముకొని గెలిచే ప్రయత్నాలు చేస్తాడని ఇప్పుడే తెలిసింది.మంత్రి సురేశ్ తప్పుడుమార్గంలో అధికార దుర్వినియోగాలకుపాల్పడి యర్రగొండపాలెంలో గెలిచినట్టు, కొండెపిలో గెలవాలనుకోవడం కల్లేఅవుతుంది. కొండెపి నియోజకవర్గ ప్రజలు సురేశ్‌లాంటి వలసవాదుల్ని తరిమికొట్టి, స్థానికంగా ఉండి,వారికి మంచి చేసేవారినే ఆదరిస్తారని వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

# ఏకలవ్యుని వారసులుగా లోకేష్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకుందాం

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరిప్రసాద్ పిలుపు

- ఆయనలోని పట్టుదల, కృషి, తెగింపు, పోరాట పటిమ యువనేతలో ఉన్నాయి
- దుగ్గిరాలలో ఏకలవ్య విగ్రహ ప్రతిష్ఠ 5వ వార్షికోత్సవం

మంగళగిరి: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనంలో వైసీపీ భూస్థాపితం అవుతుందని, జగన్ ను ఓడించేందుకు రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరిప్రసాద్ అన్నారు.మంగళగిరి నియో జకవర్గం దుగ్గిరాలలో శుక్రవారం జరిగిన ఏకలవ్య విగ్రహ ప్రతిష్ఠ 5వ వార్షికోత్సవ మహోత్సవంలో ఆయ న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దుగ్గిరాల తెలుగుదేశం పార్టీ గిరిజన నాయకులు గరిక శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరహరి వరప్రసాద్ మాట్లాడుతూ.. ఏకలవ్యుడు నీతికి, నిబద్ధతకు, త్యాగానికి ప్రతీక అన్నారు. గిరిజనులు ఆయన వారసులుగా స్ఫూర్తిని పొంది సమాజంలో ఉన్నత స్థితికి రావాలన్నారు. ఏకలవ్యుని వారసులుగా మంగళగిరిలో యువనేత లోకేష్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపు ఇచ్చారు.

**ఇంటికెళ్లేందుకు సిద్ధంగా ఉండాలి**

ఇటీవల ఏ2 విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. మం గళగిరిలో లోకేష్ బాబుని ఓడిస్తామని ప్రగల్భాలు పలి కారు. కానీ విజయసాయిరెడ్డికి తెలియంది ఏంటంటే వైసీపీని ఈరాష్ట్రం నుండి తరిమేద్దామని ప్రజలు ఎదు రు చూస్తున్నారు. గతంలో ఉత్తరాంధ్రలో పోటీ చేసిన జగన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ ఓటమి పాలయింది. మరి ఆనాడుఎందుకు గెలిపించుకోలేక పోయారు.వచ్చే ఎన్నికల్లో ఇంటికి పోవడానికి వైసీపీ నాయకులందరూ సిద్ధంగా ఉండాలని నరహరి వరప్రసాద్ అన్నారు.

**టీడీపీ విజయానికి కృషి చేయాలి**

రాష్ట్రంలో 175నియోజకవర్గాల్లో ఏడు ఎస్టీ రిజర్వు డు స్థానాలు ఉన్నాయి. మిగిలిన 168నియోజకవర్గా లు మైదాన ప్రాంతంలో ఉన్నాయి. వాటిలో 120నియో జకవర్గాల్లో సైతం



పార్టీల గెలుపును నిర్దేశించే ఓటు బ్యాంకు గిరిజనులకు ఉంది. 120నియోజకవర్గాల్లో గిరిజన ఓటు బ్యాంకు 2 వేల నుంచి 35 వేల వరకు ఉంది. వైసీపీ ప్రభుత్వ గిరిజన వ్యతిరేక విధానాలతో ఆ నియోజక వర్గాల్లోని గిరిజనుల జీవితాలు చెల్లాచెదురై అస్తవ్యస్తంగా తయారయ్యాయి. గిరిజనుల జీవితాలను తిరిగి గాడిన పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యం. ఈ 120నియోజకవర్గాల్లోని గిరిజనులు తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషిచేయాలి. తద్వారా గిరిజన జీవితాలను అంధకారంలోకి నెట్టిన వైసీపీకి రానున్న ఎన్నికల్లో తగి న బుద్ధిచెప్పాలని నరహరి వరప్రసాద్ పిలుపుఇచ్చారు.

**మౌలిక సదుపాయాలన్నీ లోకేష్ చలవే**

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గత టీడీపీ ప్రభుత్వంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామా ల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిచేసి దేశం ఏపీ వైపు చూసేలా చేశారు. నేడు గ్రామాల్లో ఉన్న మౌలిక సదు పాయాలన్నీ లోకేష్ సారథ్యంలో ఏర్పాటై నవే. జగన్ రెడ్డి పాలనలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. పనికి ఆహారపథకాన్ని రాష్ట్రంలో సమర్థవంతంగా అమ లు చేసి పేదవారు ఉపాధి పొందేలా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పేద గిరిజనుల కోసం 100 రోజుల పనికి ఆహార పథకం అమలుపరిచి.. ఇంకుడు గుంతలు, చెరువుల్లో పూడిక తీయించారు. ఇలా ఎన్నో ప్రజా సమస్యలను తీర్చి తద్వారా పనిలేని పేద బడుగు లకు రోజుకు రూ.272లతో ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు పరిచిన ఘనత లోకేష్‌ది. కానీ సైకో జగన్‌రెడ్డి పాలనలో ఎంతోమంది గిరిజను లు పనులు దొరక్క పక్క రాష్ట్రాలకు వలసలు పోతూ ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు, ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టించింది. గ్రామాల్లో అభివృద్ధి అధోగతి పాలైంది. రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న సర్పంచులు వారికి రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన నిధుల కోసం నిరసనలు చేసే పరిస్థితి వచ్చింది. వైసీపీ ప్రభుత్వంలో పనికి ఆహార పథకానికి తూట్లు పొడుస్తూ యంత్రాలతో పని చేయిస్తు న్నారు. కాంట్రాక్టర్ల చేతికి పనులు ఇచ్చి పేదవాడికి పనిలేకుండా చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని నరహరి వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గిరిజనాభివృద్ధికి కృషిచేసిన లోకేష్

గిరిజన ప్రాంతాల్లో కాఫీ తోటలు, కోకో తోటలు, జీడి మామిడి తోటలు,తదితర మార్కెట్‌లో మంచి రేటు పలికే పంటలు వేయించి గిరిజనాభివృద్ధికి కృషిచేసిన నాయకుడు నారా లోకేష్. గిరిజనులు నివసించే ప్రాం తాలు, కాలనీలల్లో వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేసి వారికి అత్యధికంగా మౌలిక వసతులు కల్పించిన ఘన త తెలుగుదేశం పార్టీది. గ్రామీణాభివృద్ధిలో లోకేష్ బాబు 100కు పైగా అవార్డులుకేంద్రం నుంచి సాధించి దేశం చూపు రాష్ట్రం వైపు తిరిగేలా చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో వారానికి ఒక పరిశ్రమ రాష్ట్రానికి వచ్చేది.. తద్వారా వేలాది మంది గిరిజన యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో లబ్ధి పొందారు. కానీ, వైసీపీ ప్రభుత్వంలో సైకో జగన్‌రెడ్డి ఎన్ని పరిశ్రమలు రాష్ట్రా నికి తెచ్చి, ఎంతమంది నిరుద్యోగ యువతీ యువకు లకు ఉద్యోగాలు సాధించారో చెప్పాలని సవాల్ విసిరా రు. సైకో జగన్‌రెడ్డి పాలనలో యువత భవిష్యత్తు అం ధకారంలో ఉండిపోయింది. యువకులు జగన్‌రెడ్డిని గద్దె దించేందుకు గట్టిగా కృషిచేయాలని నరహరి వర ప్రసాద్ పిలుపు ఇచ్చారు.

నియోజకవర్గ పరిశీలకులు అభద్రయ్య మాట్లాడుతూ.. ఏకలవ్యుని చరిత్ర మహాభారతంలో మహా ప్రస్థా నమని.. అలాంటి ఏకలవ్యుని వారసులుగా గిరిజనులు సమాజంలో ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం సమన్వయ కర్త నందం అబద్దయ్య, టీడీపీ దుగ్గిరాల మండలాధ్యక్షు రాలు కే అనిత, పెరకలపూడి ఎంపీటీసీ తాళ్ల అశోక్, మాజీ ఎంపీపీ వేణిగాళ్ల కృష్ణ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర నాయకుడు జీ వెంట్రావు, ఏపీవైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షు డు దేవరకొండ శంకర్రావు, టీడీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి గరిక రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# మంగళగిరిని దోచుకోడానికి వచ్చిన ఒక గజదొంగ ఏ-2 రెడ్డి

- ఇంకో చిల్లర దొంగ గంజిని వెంటేసుకు తిరుగుతున్నాడు
- గజదొంగ వచ్చాక చిల్లర దొంగ ఇసుక దోపిడీ మొదలుపెట్టాడు
- పదవులు ఉన్నపుడు మాత్రమే కనిపించే కాండ్రు కమలకు నారా లోకేష్ గురించి మాట్లాడే హక్కులేదు
- ఓడిపోయే సీటిచ్చి బీసీలను ఉద్ధరిస్తున్నట్లు జగన్ రెడ్డి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు
- టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



మంగళగిరి (చైతన్యరథం): అమరావతికి ముఖద్వారమైన మంగళగిరిని దోపిడీకి కేంద్రంగా మార్చేందుకు ఏ-2 విజయసాయిరెడ్డి చిల్లర దొంగల్ని వెంటేసుకుని తిరుగుతున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... చిల్లర రాజకీయాలు చేసే గంజి చిరంజీవిని, ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే కాండ్రు కమలను ప్రజలు ఆదరించే పరిస్థితి ఏమాత్రం కూడా లేదన్నారు. మంగళగిరిలో ఓటమి ఖాయమని తెలిసి కూడా బీసీలకు సీటిచ్చామంటూ వైసీపీ నాయకులు హడావుడి చేస్తున్నారని అన్నారు. చిల్లర దొంగలు, చిల్లర రాజకీయాలు చేసే వారిని వేసుకుని తిరిగినంత మాత్రాన మంగళగిరికి చేసిన ద్రోహం ప్రజలు మరచిపోరని ధ్వజమెత్తారు. విశాఖను రాజధాని అంటూ అక్కడ వేలాది ఎకరాల భూముల్ని గజదొంగ జగన్ రెడ్డి, ముసలి దొంగ విజయసాయిరెడ్డి కొల్లగొట్టారని, ఇప్పుడు మంగళగిరిలోని దేవాదాయ భూములు, పేదల భూములపై కన్నేశారని ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే మీ భూములన్నీ బొక్కేస్తారని అన్నారు. గుండిమెడ, పెదకొండూరులో ఇసుకను అక్రమంగా బొక్కేస్తున్నారని మండిపడ్డారు. ఈ దోపిడీల్లో తాడేపల్లి ప్యాలెస్, విజయసాయిరెడ్డి అలాగే చిల్లర దొంగ గంజి వాటా ఎంత అని ప్రశ్నించారు. చిల్లర దొంగ గంజి చిరంజీవి గురించి మంగళగిరి మొత్తం తెలుసునన్నారు. నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని నాశన చేసిన వారితో చేతులు కలిపినపుడే గంజి చిరంజీవి ఏంటో ప్రజలందరికీ అర్థమైపోయిందన్నారు. తాజాగా మరో నారీ శిరోమణి మంగళగిరి టికెట్ నాదే అంటూ హడావుడి చేస్తోందన్నారు. ఆమెకు పదవి ఉంటే కానీ ప్రజల ముందుకు రాదు. ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదు. కనీసం వారి వీధిలో ఉన్న ప్రజలను కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎంత సేపు ఇంటికి, ఢిల్లీకి తిరగడంతోనే ఆమెకు సరిపోయిందన్నారు. పదవి పైసలు ముడితే తప్ప ప్రజల్లోకి రాని ఈవిడ లోకల్, నాన్ లోకల్ అంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాండ్రు కమల మంగళగిరిలో మరో నాయకుడిని రాజకీయంగా ఎదగనిచ్చిన దాఖలాల్లేవు. వేలాది మంది మహిళలు రాజధాని కోసం రోడ్డెక్కి ఉద్యమిస్తుంటే ఏనాడూ పట్టించుకోలేదన్నారు. పోలీసులు బూటుకాలుతో తన్నినప్పుడు నోరెత్తి మాట్లాడలేదు. అలాంటి ఈవిడ నారా లోకేష్ గురించి మాట్లాడటం హాస్యస్పదం అన్నారు. ఇప్పుడు దాదాపు 20 సీబీఐ, ఈడీ కేసుల్లో ఏ-2గా ఉన్న విజయసాయిరెడ్డితో కలిసి వచ్చి నియోజకవర్గాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తే ప్రజలు తరుముతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం, ప్రజల కష్టాలు గురించి జగన్ రెడ్డికి గానీ, అ పార్టీ నాయకులకు గానీ తెలుసా అని ప్రశ్నించారు. కరకట్ట రోడ్డు ఎందుకు ఆగిపోయింది, పెట్టుబడులు ఎందుకు వెళ్ళిపోయాయి? అని ప్రశ్నించారు. కరోనా సమయంలో నారా లోకేష్ చేసిన సేవ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. మంగళగిరిలోని చేనేత కార్మిక సంఘం కార్యాలయాన్ని కూల్చినప్పుడు, ధర్మవరానికి చెందిన చేనేత కార్మికులను విజయవాడలో అర్ధనగ్నంగా కూర్చొపెట్టి కర్రలు, రాడ్లతో కొట్టినపుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే చేనేత వర్గానికి చెందిన వ్యక్తిని వైసీపీ రౌడీలు రాళ్లతో కొట్టి చంపేస్తే ఎందుకు నోరు తెరవలేదని పశ్నించారు. వారి కుటుంబానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి పిల్లలను భువనేశ్వరమ్మ చదివిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ అధికార దాహానికి 19 మంది చేనేతలు బలైతే ఒక్క కుటుంబాన్ని అయిన గంజి చిరంజీవి గానీ, కాండ్రు కమల గానీ పరామర్శించారా? మంగళగిరిలో వైసీపీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి లేదని పసి పిల్లాడినడిగినా చెబుతారన్నారు. ఓడిపోయే సీటు ఇచ్చి బీసీలకు ఇచ్చామంటూ జగన్ రెడ్డి అవమానించాడని అన్నారు. నారా లోకేశ్ ఓడిపోయిన తర్వాత రోజు నుండే.. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశారు. అధికారంలో ఉన్న జగన్ రెడ్డి గానీ, వైసీపీ నేతలు గానీ ఒక్క రోడ్డైనా వేశారా? నారా లోకేశ్ 27 రకాల సంక్షేమ కార్యక్రమాలు సొంత డబ్బుతో చేస్తున్నారు. ఎంతో మంది బడుగు బలహీన వర్గాల వారికి ఉపాధి కల్పించారు. రానున్న ఎన్నికలలో నారా లోకేష్ ను భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు గెలిపించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి, మాజీ కౌన్సిలర్ కాటబత్తుని నిర్మల పాల్గొన్నారు.

## వ్యాపారులకు వేధింపుల్లేని స్వేచ్ఛాయుత వాతావరణం తెస్తాం

### భవిష్యత్తుకు భరోసా ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో అయిదేళ్లుగా జగన్ ప్రభుత్వం అరాచకాలతో విసిగివేసారిపోయిన వర్తక, వ్యాపార వర్గాలకు త్వరలోనే ఆ కష్టాల నుంచి విముక్తి లభిస్తుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. చిన్నా, పెద్ద అందరు వ్యాపారుకు వేధింపుల్లేని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఆయన భరోసానిచ్చారు. చిలకలూరిపేట పట్టణంలోని చలివేంద్రం బజారులో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. దుకాణాలకు వెళ్లి తెదేపా మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు ప్రత్తిపాటితో గోడు వెళ్లబోసుకున్నారు. గడిచిన అయిదేళ్లుగా భయంభయంగానే వ్యాపారాలు చేసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన వ్యాపార వర్గాలతో సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ మరో రెండు నెలల్లో వారికి ఆ బాధలన్నీ తీరిపోతాయన్నారు. తెదేపా హయాంలో వ్యాపారులు స్వేచ్ఛగా ఉండేవారు. అలాంటి పరిస్థితి నుంచి ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ప్రభుత్వంలో చెత్త పన్ను, బోర్డు పన్ను, విద్యుత్ ఛార్జీలు, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లను పెంచి వేధిస్తున్నారని అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను బలోపేతం చేస్తామన్నారు. రకరకాలుగా వేధింపులకు గురిచేస్తున్న జగన్ సర్కారును గద్దె దింపి.. తెలుగుదేశం - జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు దిశగా చిరువ్యాపారులు, వాణిజ్యవర్గాలన్నీ ఏకతాటిపైకి రావాలని ఆయన సూచించారు. కొత్త ప్రభుత్వంలో వారి ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు బద్దలు

### - టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): అమరావతి రైతులకు సీఎం జగన్ ఏ రకంగా అన్యాయం చేశారో రాజధాని ఫైల్స్ సినిమాలో చూపించారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్దలయ్యాయన్నారు. రాజధాని విషయంలో జగన్ చేసిన విష ప్రచారం, అమరావతి విధ్వంసంపై సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. ప్రభుత్వం టెర్రరిజంతో చేసిన విధ్వంసం ఈ సినిమా ద్వారా అందరికీ చేరుతుందని జగన్మోహన్ రెడ్డి భయపడ్డాడన్నారు. వేల కోట్ల ప్రభుత్వ సంపదను ఒక సైకో ఎలా నాశనం చేశాడు, రైతులు, మహిళల పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాడు అనే నిజాలు అన్నీ ఈ సినిమా ద్వారా ప్రజల్లోకి వెళతాయి అని జగన్ ప్రభుత్వం భయపడి, జగన్ కు వెన్నులో వణుకు మొదలైందన్నారు. జగన్ రాజధాని ఫైల్స్ సినిమాపై తప్పుడు ఆరోపణలతో సొంత పార్టీ నేతల ద్వారా కేసులు వేశాడన్నారు. అడుగడుగునా సినిమాను అడ్డుకునేందుకు అన్ని రకాల కుట్రలు చేశారని, సినిమాలో పెద్ద నటులు నటించకుండా అడ్డుకున్నారని, ఒక వేళ నటిస్తే ఇబ్బందులు అని వారినీ భయపెట్టి అనేక ఇబ్బందులు పెట్టాడన్నారు. అయితే జగన్మోహన్‌రెడ్డి తెలుసుకోవాల్సింది ఏంటంటే...ఎప్పటికైనా నిజం గెలుస్తుంది. ఇప్పుడు అదే జరిగిందన్నారు. సినిమా ప్రదర్శనకు కోర్టు అనుమతి ఇది మంచి పరిణామం అన్నారు. ప్రతిపక్షాలపై మీడియా, సోషల్ మీడియా తోపాటు సినిమా లను వాడుకుంటున్న వ్యక్తి జగన్ అని, తనను తాను హీరోగా ప్రొజెక్ట్ చేసుకుంటూ...ఇతర పక్షాలను విలన్లుగా చూపిస్తూ సినిమాలు తీశారన్నారు. తప్పుడు ప్రచారంతో జగన్ సినిమాలు తీయవచ్చు కానీ....ఐదు కోట్ల ఆంధ్రులను వంచించిన ప్రభుత్వ దమన కాండపై సినిమాలు తీయకూడదా? రాజధాని ఫైల్స్ ఏమీ కల్పిత కథ కాదు..... మన రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలిసిన జగన్ విధ్వంస కథే అని, జగన్ తన అంగబలంతో, అర్థబలంతో సినిమాను అడ్డుకోవాలని చూసి విఫలం అయ్యారన్నారు.

## కాకాణి జీవితం.. ఫేక్ ప్రచారాలకే అంకితం

- పాపాల రాయుడి పాపం పండే రోజులు దగ్గరపడ్డాయి
- మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): కాకాణి జీవితం - ఫేక్ ప్రచారాలకే అంకితమైరని, పాపాల రాయుడి పాపం పండే రోజు దగ్గర పడిందని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం నెల్లూరు నగర పరిధిలోని వేదయపాలెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో సుమారు 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు రానివ్వకుండా చేస్తామని, తప్పుడు కేసులు బనాయిస్తామని బెదిరించో, భయపెట్టో కాకాణిలా తాము పార్టీలో చేర్పించుకోవడం లేదన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు వారంతట వారే వచ్చి స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని అన్నారు. ఎన్నికల నాటికి సర్వేపల్లిలో వైసీపీ పూర్తిగా ఖాళీ అవడం ఖాయమని, నానాటికి తెలుగుదేశంపార్టీ మరింత బలమైన శక్తిగా తయారు కావడంతో తట్టుకోలేని కాకాణి చేరికల విషయంలో ఫేక్ ప్రచారాలు చేసుకుంటున్నాడు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు సర్వేపల్లిలో టీడీపీ - జనసేనలకు పట్టం కట్టడానికి సిద్ధమైపోయారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ రాకెట్ వేగంతో దూసుకువెళ్తుంటే.. దిక్కుతోచని స్థితిలో కాకాణి కొట్టుమిట్టాడుతున్నాడు. సర్వేపల్లి టీడీపీలోకి వలసలు నానాటికి మరింత ఉధృతమయ్యాయి. టీడీపీలో చేరే వారిని కాకాణి అనేక విధాలుగా బెదిరిస్తున్నాడు.. కాకాణి బెదిరింపులకు ఎవరు భయపడే పరిస్థితిలో లేరు. సర్వేపల్లిలో టీడీపీ దూకుడు పెంచడంతో వైసీపీ చతికిలపడిపోయింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లిలో కాకాణికి డిపాజిట్లు కూడా రావు. ఓటమి భయంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న కాకాణి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# వైసీపీకి దళితులు దూరం

- కాలవ ఆధ్వర్యంలో 1129కుటుంబాల చేరిక
- 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్‌రెడ్డి
- రాయదుర్గంలో 50వేల మెజార్టీతో గెలిస్తామనే నమ్మకం
- నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో దళితులు చేరడం శుభపరిణామం



**రాయదుర్గం (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఘోరంగా ఓడిస్తేనే అంబేద్కర్ రాజ్యాంగ ధర్మాలను, విలువలను రక్షించుకోగలమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గంలో దళిత ఘర్జన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్ రాజుతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. దళిత నాయకులతో కలిసి అక్కడి నుండి షాది మహల్ వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. నియోజకవర్గం నుండి 1129 దళిత కుటుంబాల వారికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రాయదుర్గం నియోజక వర్గంలో ఒకే రోజు పెద్ద సంఖ్యలో దళితులు చేరడం రాష్ట్ర రికార్డుగా భావిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలు బలంగా చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారనడానికి పెద్ద సంఖ్యలో దళితుల చేరికే ఉదాహరణ అన్నారు. జగన్ రెడ్డి నిరంకుశ పాలనలో వేలాది మంది దళితులపై అనేక దాడులు జరిగాయన్నారు. కరోనా కష్టకాలంలో మాస్కులు పంపిణీ చేయమని కోరిన అనిస్థీసియా డాక్టర్ సుధాకర్ ను అన్యాయంగా వైసిపి ప్రభుత్వం పొట్టనపెట్టుకుందన్నారు. నడిరోడ్డులో సుధాకర్ ను వైసిపి చిత్ర హింసలకు గురిచేసిందన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ సుబ్రమణ్యాన్ని దారుణంగా చంపేసి, శవాన్ని డోర్ డెలివరీ చేస్తే, దిక్కులేదన్నారు. 27 దళిత సంక్షేమ పథకాలను అన్యాయంగా జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్య ద్వారా ఆరువేల మంది ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. జగన్ రెడ్డి అహంకార మదంతోనే అంబేద్కర్ పేరును మర్చాడని కాలవ మండిపడ్డారు. టీడీపీ – జనసేన కూటమిలో పనిచేయడానికి రాయదుర్గం నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో దళితులు టీడీపీలో చేరడం శుభపరిణామమన్నారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలు తెలుగుదేశం పార్టీకి బాసటగా నిలుస్తున్నాయన్నారు.

బడుగు, బలహీన వర్గాల అండతో రాబోయే సాధారణ ఎన్నికలో రాయదుర్గం నియోజకవర్గంలో తాను 50 వేల మెజారిటీతో గెలుస్తాననే దృఢమైన నమ్మకం కలుగుతోందన్నారు. తాను ఏ గ్రామంలో పర్యటించినా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. తెలుగుదేశం – జనసేన కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలందరూ పట్టుదలతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో 165 స్థానాలకు తగ్గకుండా తమ కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కరేగౌడ మంజునాథ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి హెచ్.ఆనంద్, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, హనుమంత రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిన్ని కృష్ణ,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల వేంకటేశులు, అధికార ప్రతినిధి వేంకటేశులు, బంగి శంకర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరిజన ఆనంద్, రామంజి, బీటిపి రవి, శివరాజ్, కాద సిద్దప్ప,వెట్టి అంజి బాబు, రామ కృష్ణ, సిద్దు, గనిగేర నాగరాజు, మల్లక్క, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు జగన్ కు చెంప పెట్టులాంటిది

- రాజధాని ఫైల్స్ చూసి జగన్‌రెడ్డి వణుకుతున్నారు
- మొన్న 3రాజధానులు.. ఇప్పుడు మళ్లీ హైదరాబాద్ రాజధాని అంటారా
- రాజధాని ఫైల్స్ సినిమా పై మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం (చైతన్యరథం):** రాజధాని ఫైల్స్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం సీఎం జగన్ కు చెంప పెట్టులాంటిదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. సినిమా విడుదలకు మార్గం సుగమమయ్యేలా కోర్టు తీర్పు ఇవ్వడాన్ని ఆమె ఆహ్వానించారు. రామగిరి మండలం వెంకటాపురంలో మీడియాతో మాట్లాడుతూ రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్దలయ్యాయన్నారు. ఒక సినిమా విడుదలకు మీరు సృష్టించిన అడ్డంకులు కోర్టు తీర్పుతో పటాపంచలయ్యాయని కామెంట్ చేశారు. అమరావతి విషయంలో ఏం జరిగింది.. జగన్ రెడ్డి గతంలో ఏమన్నారు.. ఆ తర్వాత ఎలా మాట మార్చారు.. రైతుల్ని ఎంత ఇబ్బంది పెట్టారన్నది ఇందులో స్పష్టంగా చూపించారన్నారు. జగన్ రెడ్డి కుట్రలతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో.. దాని ద్వారా రాష్ట్రానికి జరిగిన నష్టం ఏంటో అందరికీ అర్థమయ్యేలా కళ్లకు కట్టారన్నారు. కేవలం తన అహంకారం, పంతం నెగ్గించుకోవాలన్న ఉద్దేశ్యంతో వేలాది మంది రైతులను రోడ్డుపాలు చేశారని మాజీ మంత్రి సునీత అన్నారు. రైతులు, మహిళల పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాడన్నది రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. అమరావతిని నాశనం చేసి.. నిన్నటి వరకు 3రాజధానులని కాలం గడిపారని.. కానీ ఇప్పుడు మళ్లీ హైదరాబాద్ రాజధాని అని కొత్త నాటకానికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సినిమా ప్రజల్లోకి వెళ్తే.. రాజకీయంగా తమకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశ్యంతోనే చిత్రాన్ని అడ్డుకున్నారన్నారు. జగన్ రాజధాని ఫైల్స్ సినిమాపై తప్పుడు ఆరోపణలతో సొంత పార్టీ నేతల ద్వారా కేసులు వేశాడు. అడుగడుగునా సినిమాను అడ్డుకునేందుకు అన్ని రకాల కుట్రలు చేశారని.. కానీ హైకోర్టు తీర్పుతో వారికి చెంప పెట్టులా తగిలిందన్నారు. తనను తాను హీరోగా ప్రొజెక్ట్ చేసుకుంటూ... ప్రతిపక్షాలను విలన్లుగా చూపిస్తూ సినిమాలు తీస్తున్న జగన్ రెడ్డికి.. వాస్తవాలు రుచించడం లేదన్నారు.

తప్పుడు ప్రచారంతో జగన్ సినిమాలు తీయవచ్చు కానీ... ఐదు కోట్ల ఆంధ్రులను వంచించిన ప్రభుత్వ దమన కాండపై సినిమాలు తీయకూడదా? అని నిలదీశారు. రాజధాని ఫైల్స్ ఏమీ కల్పిత కథ కాదని..... మన రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలసిన జగన్ విధ్వంస కథేనన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విధ్వంసాలకు పాల్పడుతున్న జగన్ సినిమా కూడా ముగిసిందని ఈ సందర్భంగా పరిటాల సునీత అన్నారు...

## యువత భవిష్యత్తు చంద్రన్నతోనే సాధ్యం : సామకోటి



**పుట్టపర్తి (చైతన్యరథం):** రాష్ట్రంలోని యువత భవిష్యత్తు చంద్రన్నతోనే సాధ్యమని సామకోటి ఆదినారాయణ అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రం హనుమాన్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" కార్యక్రమంతో యువతకు అవగాహన కల్పిస్తూ మీ అమూల్యమైన మొదటి ఓటును నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త గౌరవనీయులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఓటు వేసి వేయించాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా శుక్రవారం నాడు పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ...'మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎస్" పోస్టర్ రిలీజ్ చేశారు. అనంతరం18 సంవత్సరాలు నిండి ఉన్న యువతి యువకులు మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్న యువతకు ఓటు పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు మీ మొదటి ఓటు ఎంతో ముఖ్యమైనది విలువైనదని వారు తెలిపారు.రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడుతున్నామని,రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## రాజధాని ఫైల్స్ సినిమాను అడ్డుకోవడం ఒక పిరికిపంద చర్య

**- మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్**



**తంబళ్లపల్లె (చైతన్యరథం):** రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనను జగన్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకోవడం ఒక పిరికిపంద చర్య అని తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్ విమర్శించారు. శంకర్ యాదవ్ విలేఖరులతో మాట్లాడుతూ..ప్రతిపక్షంలో ఉండగా అమరావతిని రాజధానిగా అంగీకరించిన ఈ సీఎం, అధికారంలోకి రాగానే మాట తప్పాడని, మడమ తిప్పి మూడు రాజధానులు రాగం అందుకున్నాడని ఆయన అన్నారు. సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే మీకు అంత ఉలుకెందుకు జగన్ రెడ్డి గారూ.. అంటే సినిమాను చూసి కూడా జడుసుకునే స్థాయికి వచ్చారా మీరు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మీ ప్రభుత్వం పైన ప్రజా వ్యతిరేకత ఉద్యమం స్థాయిలో ఉందని, ఇప్పటికైనా మీ జిమ్మిక్కులు మానుకోవాలని హితవు పలికారు. రానున్నది టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వమే అని, మీ ఆటలు కట్టిపెట్టి, మీ విధానాలకు, మీ సైకోయిజానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి జాగ్రత్తగా ఉండండి ఖబడ్దార్ అని హెచ్చరించారు.

## జగన్ కథ ముగియనుంది

**- నియోజకవర్గ ఇంచార్జి గాలి భానుప్రకాష్**



**నగరి (చైతన్యరథం):** రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను విధ్వంసం చేసిన జగన్....కథ ముగియనుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే జగన్‌కు వణుకు మొదలైందని, రాజధాని ఫైల్స్ సినిమాపై తప్పుడు ఆరోపణలతో సొంత పార్టీ నేతలతో కేసులు వేయించాడన్నారు. రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్దలయ్యాయని, ఇందంతా ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## రాజధాని ఫైల్స్ సినిమాపై ప్రభుత్వ కుట్రలు

# కోర్టు తీర్పుతో బద్దలు : కొండబాబు

**కాకినాడ (చైతన్యరథం):** రాజధాని విషయంలో జగన్ రెడ్డి చేసిన విష ప్రచారం, అమరావతి విధ్వంసంపై రాజధాని ఫైల్స్ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించడంతో జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ భయపడుతుందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ.. ఒక పాలకుడి కుట్రలతో ప్రజా రాజధాని అమరావతి ఎలా విధ్వంసం అయ్యిందో రాష్ట్ర ప్రజలు చూశారని, ప్రభుత్వం టెర్రరిజంతో చేసిన విధ్వంసం ఈ సినిమా ద్వారా అందరికీ చేరుతుందని జగన్ రెడ్డి భయపడ్డాడని, వేల కోట్ల ప్రభుత్వ సంపదను నాశనం చేసి, రైతులు, మహిళల పట్ల వైసీపీ ప్రభుత్వం ఎంత దారుణంగా వ్యవహరించిందో అనే నిజాలు అన్నీ ఈ సినిమా ద్వారా ప్రజల్లోకి వెళతాయి అని వైసీపీ నాయకులు భయపడి రాజధాని ఫైల్స్ సినిమాపై తప్పుడు ఆరోపణలతో సొంత పార్టీ నేతల ద్వారా కేసులు వేశాదని, అదుగడుగునా సినిమాను అడ్డుకునేందుకు అన్ని రకాల కుట్రలు చేశాడని, తనను తాను హీరోగా ప్రొజెక్ట్ చేసుకుంటూ ఇతర పక్షాలను విలన్లుగా చూపిస్తూ సినిమాలు తీయించుకున్న జగన్ రెడ్డి నేడు రాజధానిపై సినిమాతో జగన్ రెడ్డికి




అంతిమయాత్ర ఖరారు అయిందని, తప్పుడు ప్రచారంతో సినిమాలు తీయవచ్చు కానీ ఐదు కోట్ల ఆంధ్రులను వంచించిన వైసీపీ ప్రభుత్వ దమన కాండపై తీసిన సినిమానే రాజధాని ఫైల్స్ అని, జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా సినిమా ప్రదర్శనకు కోర్టు అనుమతించడం మంచి పరిణామమని కొండబాబు పేర్కొన్నారు.

## నేడు మంగళగిరి ఆటోనగర్‌లో వీవర్‌శాల ప్రారంభోత్సవం

**- మంగళగిరి చేనేతకు టాటా మద్దతు**




మంగళగిరి (చైతన్యరథం): పట్టణంలోని ఆటోనగర్‌లో నిర్మించిన వీవర్‌శాల ప్రారంభోత్సవానికి టాటా తనేరా, సీఈఓ అంబుజ నారాయణ, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి నారా బ్రాహ్మణి విచ్చేయుచున్నారు. వందల సంవత్సరాల చరిత్ర గల అద్భుతమైన చేనేత రంగం కాలక్రమేణా బలహీనపడుతూ వస్తోంది. దీనికి ఎన్నో కారణాలు ఉన్నాయి. తయారీ చేసే వాతావరణం అనుకూలంగా లేకపోవడం, వృత్తి పరమైన వ్యాధులు సంక్రమించడం, పరికరాల ఆధునీకరణలో వెనకబడటం, క్రయ విక్రయాల్లో దళారుల పాత్ర పెరిగిపోవడం వంటి కారణాలతో కార్మికుల సంపాదన బాగా తగ్గిపోయింది. ఈ సమస్యలు మెరుగుపరచడానికి మంగళగిరి చేనేత ప్రముఖులు, ఏపీ ఎన్నారై టీడీపీ సభ్యులు, రోటరీ క్లబ్ మరియు టాటా తనేరా కలిసి చేస్తున్న ప్రయోగమే ఈ వీవర్‌శాల.

# టీడీపీ విధానాలు నచ్చి భారీగా చేరికలు



- 50వ డివిజన్లో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం
- టీడీపీతోనే ప్రజలకు బంగారు భవిష్యత్తు
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు

**రాజమహేంద్రవరం (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలోకి అధికంగా చేరుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర కార్యనిర్వాహక కార్యదర్శి మరుకుర్తి రవి యాదవ్ సంయుక్త ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా స్థానిక మహిళ వీరపనేని భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వంక చిన్ని, వంజరపు భరత్ కుమార్ తో పాటు సుమారు 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఆదిరెడ్డి శ్రీనివాస్, కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, మరుకుర్తి రవి యాదవ్ తదితర టీడీపీ నాయకులు పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వ నియంత పాలన నచ్చక ఆ పార్టీకి చెందిన వారు వేలాదిగా టీడీపీలోకి చేరుతున్నారని అన్నారు. ఇటీవలే 37, 38, 47 డివిజన్లకు చెందిన వారు అధికంగా టీడీపీలో చేరారని గుర్తు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇస్తే మన బతుకులన్నీ భారమ వుతాయన్నారు. ప్రస్తుతం మనం పడుతున్న కష్టాలన్నీ తొలగి ఆనందంగా జీవించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఉపయుక్తంగా ఉందన్నారు. ఇక రాజమహేంద్రవరం సిటీ విషయానికి వస్తే అధికార పార్టీ ప్రజాప్రతినిధి మసిపూసి మారేడు కాయ చేసే విధంగా నగరంలో పనులు చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని మండిపడ్డారు. రోడ్లు ఇరుకు చేసి... రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఆదేశాల మేరకు నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ నాణ్యతా లోపంతో చేపడుతున్నందున అప్పుడే పెచ్చులూడుతున్నాయని విమర్శించారు. అభివృద్ధి అంటే ఏం చేయాలో... ఎలా చేయాలో కావాలంటే తమని అడిగి తెలుసుకోవాలని, గతంలో తాము చేసిన అభివృద్ధి పనులు ఇంకా చెక్కుచెదరకుండా అలానే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ దెబ్బకు బెదిరిన సింగిల్ సింహం

**- టీడీపీ నేత ఎమ్.ఎస్ బేగ్ మండిపాటు**



విజయవాడ (చైతన్యరథం): రాజధాని ఫైల్స్ దెబ్బకు సింగిల్ సింహం బెదిరిపోయిందని, ఒక మూడు గంటల సినిమా దెబ్బకు జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందని టీడీపీ నేత ఎమ్.ఎస్ బేగ్ మండిపడ్డారు. రాజధాని ఫైల్స్ సినిమా చిత్రాన్ని ప్రదర్శనను నిలిపివేయడాన్ని బేగ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాభిప్రాయం ప్రకారం హైకోర్టు విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విధానం జగన్‌కి చెంపపెట్టులాంటిదన్నారు. రైతుల బతుకు చిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారింది. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తరూపంగా నిలిచింది రాజధాని ఫైల్స్ అని అన్నారు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను ఆ రాష్ట్ర సిఎం అడ్డుకోవడం దారుణమన్నారు.

ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ కోర్టుకు వెళ్లింది. సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటి? 34వేల మంది రైతుల త్యాగాలకు వాస్తరూపంగా నిలిచింది. తుగ్లక్ సీఎం జగన్ మూడు రాజధానుల పేరుతో ఆంధ్రులను మోసం చేసిన మూరు?డు జగన్ ప్రాంతాల పేరుతో ప్రజలను విడగొట్టి, రాజకీయ లబ్ధి పొందాలని చూశాడు. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఇలాంటి విపరీత బుద్ధులు పుట్టాయన్నారు.

## కొనసాగుతున్న డయేరియా మరణాలు

**- మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వ యంత్రాంగం - మండిపడ్డ టీడీపీ నేత మొహమ్మద్ నసీర్**



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు తూర్పు నియోజకవర్గం ఆరో డివిజన్ రైలు పేటకు చెందిన ఇక్బాల్ కలుషిత నీటి వల్ల డయేరియా బారిన పడి అనారోగ్యంతో గత మూడు రోజులుగా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత గురువారం రాత్రి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... గత నెల రోజులుగా గుంటూరు తూర్పులో కలుషితనీరు వల్ల డయేరియా విజృంభించి ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వ యంత్రాంగానికి చీమ కుట్టినట్లు అయిన లేకపోవడం దుర్మార్గమన్నారు. 38 సంవత్సరాల ఇక్బాల్ చనిపోవడం చాలా బాధాకరమని, ముగ్గురు చిన్న పిల్లలు ఉండి రోజు కూలి పని చేసుకునే అతను మరణించడంతో వారి కుటుంబం రోడ్డును పడే పరిస్థితి వచ్చిందన్నారు. గత నెల రోజులుగా నగరంలో కలుషిత నీటితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేకసార్లు నగర కమిషనర్, మేయర్, శాసనసభ్యుడికి ఫిర్యాదు చేసిన ఇంత వరకు క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటిలో కలుషితనీరు కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని నసీర్ డిమాండ్ చేశారు.

## 'పల్లెబాట' కొత్త జీవితాన్ని పరిచయం చేసింది

- గుర్తించిన ప్రతి సమస్యనూ పరిష్కరించి తీరుతా
- ప్రజల స్పందన జీవితంలో మరచిపోని అనుభూతినిచ్చిందన్న వర్ల కుమార్ రాజా



**పామర్రు (చైతన్యరథం):** ఇన్నాళ్లు గడిపిన ప్రజా జీవితం వేరు.. 'పల్లెబాట' కార్యక్రమంలో గడిపిన జీవితం వేరు అని పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం ఈ పల్లెబాట ద్వారా మాత్రమే సాకారమైంది. ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం లభించింది. ప్రజల కష్టాలు నష్టాలు దగ్గరగా చూశాను. జీవితంలో ఎప్పుడూ మరచి పోలేని అనుభూతిని ఈ కార్యక్రమంలో పొందాను. నా జీవితాన్ని మలుపు తిప్పింది. ప్రజల కోసం ఏదైనా చేయాలనే కసి, పట్టుదల పెంచింది. ప్రజల ప్రేమాభిమానాలు కళ్లారా చూశా. ప్రజల అభిమానంతో చట్టసభల్లోకి వెళ్లి.. నియోజక వర్గంలోని సమస్యల పరిష్కారానికి గళం విప్పి పని చేస్తా. పల్లెబాటలో తెలుసుకుంటున్న ప్రతి సమస్యనూ ప్రగతి పథం పుస్తకంలో నమోదు చేసుకుంటున్నా. అందులోని ప్రతి సమస్యనూ నమోదు చేసి చూపిస్తా. ప్రజలకు భరోసా కల్పించడమే పల్లెబాట లక్ష్యం. ప్రజల సమస్యలు తెలుసుకోవడమే పల్లె నిద్ర పరమార్థం. ఆర్బీకే అనే ఒక రాబందుల కాణాచి రైతుల రక్తం పీలుస్తోంది. గిట్టుబాటు ధరల్లేవు. ఎరువులు మందులు లేక రైతులు అవస్థలు పడుతున్నారు. పూలేరు వంతెన, యలమర్రులో డ్రైనేజీ, రోడ్ల సమస్యని పరిష్కరించి తీరుతా.

అరాచకం చేసి అధికారంలోకి రావాలని జగన్ రెడ్డి ప్రయత్ని స్తున్నాడు. చైతన్యవంతులైన ప్రజలు జగన్ రెడ్డి అరాచకాలపై అప్రమత్తంగా ఉండాలని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, జనసేన మండల అధ్యక్ష కార్యదర్శులు, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగు యువత, తెలుగు మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

